తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
జ్రా॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
23 సెప్టెంబర్ 2026
పేజీలు - 20

# పసివాడిన పసిమొగ్గలు

## ముసిమేసిన ఏసీ మసి

- ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో అగ్నిప్రమాదం
- ముక్కుపచ్చలారని ముగ్గురు శిశువుల మృతి
- ఘటనపై సీఎం దిగ్ర్భాంతి
- విచారణకు సీఎం ఆదేశం
- మంత్రి దామోదర రాజనరసింహ పరిశీలన.. ఘటనపై సమీక్ష

వార్త మెయిన్ 1, 7 పేజీల్లో



తల్లి పొత్తిళ్లలోకి చేరి భద్రంగా ఉండాల్సిన నవజాత శిశువుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, తక్కువ బరువు, ప్రత్యేక వైద్య పర్యవేక్షణ అవసరమైన చిన్నారులకు చికిత్స అందించాల్సిన విభాగంలో అశ్రద్ధతో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలోని ఎస్ఎన్‌సీయూ విభాగంలో ఏసీలో షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఏసీ పేలిన ఘటనలో ముగ్గురు చిన్నారులు మృత్యువాతపడ్డారు.

మావల సెప్టెంబర్ 23 (జనం సాక్షి) :





# గ్రామాల్లో దోమల బెడద

- కనిపించని ఫాగింగ్, బ్లీచింగ్ పిచికారీ
- పంచాయతీలకు పట్టిన దోమల జ్వరాలు

ఎల్కతుర్తి (జనంసాక్షి) : ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో దోమల బెడద పెరుగుచున్న క్రమములో పంచాయతీ కార్యదర్శి గాని సర్పంచులు గానీ పంటింపు కరువైందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామాల్లో రాత్రి వేళల్లో దోమలు స్వైర విహారం చేస్తున్న పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు గ్రామ పంచాయతీ కి దోమలు. ఈగల నివారణను చేపట్టేందుకు ఏడాదికి 9500 నుండి10.000రూ వరకు ఖర్చుల కింద మెడికల్ డిఎంహెచో ఓ ఖాతానుశీడి జమమౌతు ఉండేది బావుల్లో ట్యాంకుల్లో బ్లీచింగ్ పౌడర్ వేసి నివారణ మార్గాలు ఉండేవి కానీ ఈరోజుల్లో గత ఐదు ఏండ్ల నుండి పూర్తి గా మర్చి పోయి కొన్ని గ్రామ పంచాయతీల్లో నిధులు ఉన్న కార్యదర్శులు. అలసత్వం. నిర్లక్ష్యం. సమయపాలన. సిబ్బందికి. పనిలో నిమజ్జత. సరైన పద్ధతి లేకపోవడం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించడం వలన గ్రామాల్లో దోమల బెడద పెరుగుతూ ఉంది. దోమల వలన చిన్న పిల్లల్లో మెదడువాపులు కాళ్లవాపులు విష జ్వరాలు వస్తున్న క్రమంలో మురికి కాలువల చెత్తకుప్పల్లో నీటి విలువలలో ఉండడం వలన దోమలు ప్రమాదాలు ఎక్కువ అవుతున్నయి ఇ నేపథ్యంలో రోడ్ సైడ్ లో ఉండే మురికి కాలువలలో నీళ్లు నిలిసి ప్రవహించక మురికి నీళ్ళు ఆగడం వలన దోమలు వృద్ధి చెందే ప్రమాదం ఉంది ఒకప్పుడు దోమలను నివారిం చేందుకు బౌల్స్ మాదిరిగా కిరసనాయిల్ పెట్రోల్. డీజిల్ మాలైథిన్ నూనె లాంటివి వెయ్యడం వలన మురికిగుంటల్లో దోమలు గుడ్లు పెట్టకుండా వేస్తూ నివారణ చేస్తూ ఉండేవారు కానీ రోజు రోజు పంచాయితీల్లో ఆదాయం లేక దోమలను నివారించలేకపో తున్నారు



కొన్ని గ్రామాల్లో పారిశుద్ధ పనుల పై నిర్లక్ష్యం చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు గతంలో దోమల నివారణకు ఫామింగ్. పొగ. వారానికి ఒకసారి ప్రక్రియ మొదలు పెట్టిన క్రమములో ఇప్పుడు నేలకు ఒకసారైనా పామింగ్ సిస్టం కరువైందని. నీటి కాలువలలో నీటి నిల్వలు ఉండడం వలన మురుగువాసన .దుర్వాసన వస్తున్నందున ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు ప్రజలు రోగాలు పాలు ఔ చున్నారు నివారించేందుకు మురికి కాలువలలో బ్లీచింగ్ పౌడర్ లాంటివి వేయడం వలన దోమలు వృద్ధి చెందకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పంచాయతీ సిబ్బంది తగు చర్యలు చేపట్టాలని ప్రజలు ఆవేదన చెందుతున్నారు గ్రామాల్లో మురికి కాలువ పక్కన జీవిస్తున్న కొన్ని కుటుంబాలు దోమలు మిగతా 13లో..

# ఐదు రోజుల వ్యవధిలో భార్యాభర్తలు కన్నుమూత

- సర్పంచ్ దంపతులను కడతేర్చిన రోడ్డు ప్రమాదం
- తీవ్ర విషాదంలో లెంకాలపల్లి గ్రామం



వార్త మెయిన్ 7లో

# ఎమ్మెల్యే కడియం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో సర్పంచుల చేరిక

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 22 ( జనం సాక్షి ) : స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కార్యాలయంలో మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ రెడ్డి, రఘునాథపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె మహేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో రఘునాథపల్లి మండలం మేకలగట్టు మిగతా 13లో..



# ఆస్పత్రిలో ప్రమాదాలేంటి

## వరంగల్ లో కాక్రోచ్ జనతా పార్టీ టీం ప్రశ్నలు



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 21 (జనం సాక్షి)**యాక్సిడెంట్లు, ప్రమాదాలకు గురైన వారు చికిత్స కోసం ఆస్పత్రికి వస్తారు. అలాంటి ఆస్పత్రిలోనే పేషంట్లకు ప్రమాదాలు జరగడమేంటంటూ కాక్రోచ్ జనతా పార్టీ టీం సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. ఎంజీఎం ఆస్పత్రి ఆవరణలో ఆదివారం పైకప్పు పెచ్చులూడి పేషంట్లకు గాయాలైన ఘటనను ప్రస్తావిస్తూ ఆస్పత్రి నిర్వహణ, భద్రతా చర్యలపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికారులను ప్రశ్నించేందుకు ప్రయత్నించిన తమకు కలెక్టర్ సమయం కేటాయించలేదని టీం సభ్యులు పేర్కొన్నారు. ప్రజలు, పేషంట్ల భద్రతకు సంబంధించిన అంశాలపై అధికారులు స్పందించి స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



**నల్లబెల్లి, సెప్టెంబరు 22(జనం సాక్షి):** గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సర్పంచ్ సాపవట్ కవిత దేవునాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని మూడుచెక్కలపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా గర్భిణులు, బాలింతలకు శ్రీమంతాలు, పోషణమేళా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక సర్పంచ్ కవిత దేవునాయక్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మహేందర్, అంగన్‌వాడీ టీచర్లు కొమురవెల్లి సరిత, గుగులోత్ విజయ, ఆశా కార్యకర్త ఆత్మకూరి కవిత, మారి సంస్థ ప్రతినిధులు వసంత, రాజేష్, ఆయాలు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# సత్య నారాయణ గౌడ్ కుటుంబానికి పరామర్శ

## నివాళులర్పించిన ఎఐసీసీ నేషనల్ కో ఆర్డినేటర్, టిఎల్ఎఫ్ చైర్మన్ ప్రొ. కత్తి వెంకట్ స్వామి గౌడ్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 22 ( జనం సాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సినిమా దర్శకుడు ఊడుగుల వేణు గౌడ్ సోదరుడు వరంగల్ జిల్లా గోపా మాజీ ప్రధాన కార్యదర్శి ఊడుగుల సత్యనారాయణ గౌడ్ ఇటీవల అకాల మరణం చెందాడు. విషయం తెలిసిన ఎఐసీసీ నేషనల్ కో ఆర్డినేటర్, టిఎల్ఎఫ్ చైర్మన్ ప్రొ. కత్తి వెంకట్ స్వామి గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా సత్య నారాయణ గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సత్య నారాయణ గౌడ్ కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్,ఓబీసీ జిల్లా నాయకులు బండారి జనార్ధన్ గౌడ్, తాళ్లపెల్లి రామస్వామి గౌడ్, ఊడ్గుల చాణక్య గౌడ్, గౌతమ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్ రోడ్డు ను ఆక్రమించి ఆయిల్ ఫామ్ సాగు చేసిన రిటైర్డ్ ఇంజనీరింగ్ సైంటిస్ట్ బిల్లకంటి సంపత్ రావు

**టేకుమట్ల సెప్టెంబర్ 22 జనంసాక్షి ::** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని మందలోరిపల్లె దుబ్యాల స్కూల్ నుండి నగరం వరకు గతంలో మా రెండు గ్రామాలు పుట్టిన నుండి నక్ష బాట మందలోరిపల్లి దుబ్యాల నుండి నగరం వావిలాల హాస్పటల్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ ఆనుకొని రహదారి ఉండేది రిటైర్డ్ ఇంజనీరింగ్ అండ్ సైంటిస్ట్ పేరుతో భూ కబ్జా నక్షబాటను దున్ని ఆయిల్ ఫామ్ పెట్టి ఎవరికి చెపుతారో చెప్పమని బెదిరిస్తున్నాడు బిల్లకంటి సంపత్ రావు తండ్రి కొండల్ రావు అనే రైతు నక్ష బాటను ఆక్రమించి పామాయిల్ చెట్లను పెట్టి ప్రజలను ఎవరు అడిగితే వారిని బెదిరిస్తూ నానా బూతులు తిడతు ఉన్నారు వీరిలో ముగ్గురు అన్నదమ్ములు బిల్లకంటి సంపత్ రావు బిల్లకంటి లక్ష్మణరావు బిల్ల కంటి జగపతిరావు వీరు ముగ్గురు అన్నదమ్ములు కలిసి వచ్చిన అధికారులను నాన బూతులు తిట్టుకుంటూ మీరు ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండి బాట ఇవం ఏం చేస్తారో చేసుకోండి అని వారిని తిట్టి పంపించడం జరిగింది గతంలో మేము మందలోరి పల్లి దుబ్యాల గ్రామ ప్రజలు భూపాలపల్లి ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేయడం జరిగినది దానిని ఇంతవరకు అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు దయచేసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ స్పందించి మా రెండు గ్రామాల ప్రజల సౌకర్యం కొరకు



మందలోరిపల్లి స్కూల్ నుండి నగరం వావిలాల రోడ్లు నక్ష ప్రకారం బాటతీసి ప్రజలకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు తెలియజేసి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలోమందలోరి పల్లి దుబ్యాల గ్రామాల ప్రజలు కానుగుల రాజు ఎండీ . ఖాదర్ బిక్కినేని కిషన్ రావు పేరాల మహేందర్ రావు పేరాల నారాయణ రమణ రవి నరేష్ రాజు సంతోష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ పొదుపుతో ఆర్థిక మదుపు

## విద్యుత్ బిల్లు తగ్గుదల,డబ్బు ఆదా

**ములుగు బ్యూరో, సెప్టెంబర్22 (జనం సాక్షి):-**విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం వల్ల కేవలం విద్యుత్ బిల్లు మాత్రమే తగ్గదని, కుటుంబ ఆర్థిక స్థితి, విద్యుత్ వ్యవస్థ స్థిరత్వం,సహజ వనరుల పరిరక్షణ, పర్యావరణం వంటి అనేక అంశాల్లో మేలైన ప్రయోజనం కలుగుతుందని ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి . బిక్షపతి తెలిపారు. ప్రతి ఇంటిలో అవసరం లేని విద్యుత్ వినియోగాన్ని కొంత మేర తగ్గించినా, లక్షలాది కుటుంబాలు అదే విధానాన్ని పాటిస్తే మొత్తం విద్యుత్ డిమాండ్‌పై గణనీయమైన ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల "విద్యుత్ పొదుపు అంటే కేవలం బిల్లు తగ్గించుకోవడం కాదు -- భవిష్యత్ విద్యుత్ అవసరాలకు సిద్ధం కావడం" అని తెలిపారు. వినియోగదారుడికి నేరుగా ఆర్థిక ప్రయోజనం..విద్యుత్‌ను పొదుపుగా వినియోగిస్తే వినియోగించే యూనిట్లు తగ్గడంతో విద్యుత్ బిల్లులో గణనీయమైన తగ్గుదల కనపడుతుందని చెప్పారు. ఉదాహరణకు ఒక కుటుంబం రోజుకు 2 యూనిట్ల విద్యుత్‌ను పొదుపు చేస్తే, నెలలో సుమారు 60 యూనిట్లు, సంవత్సరానికి సుమారు 730 యూనిట్లు ఆదా చేయవచ్చు. రోజువారీ పొదుపు చిన్నదిగా కనిపించినా, నెలలు,సంవత్సరాలుగా కలిపితే గణనీయమైన ఆర్థిక ప్రయోజనం లభిస్తుందన్నారు. వాస్తవంగా రూపాయి ఆదా వినియోగదారుడి టారిఫ్, స్లాబ్, వినియోగ విధానం, పరికరాల సామర్థ్యం తదితర అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఏసీ వినియోగంలోనే పెద్ద అవకాశం...ఎరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను నియంత్రించడంలో సహకారం ప్రతి కుటుంబం కొంత విద్యుత్ పొదుపు చేస్తే మొత్తం డిమాండ్ తగ్గుతుంది. దీంతో విద్యుత్ వ్యవస్థపై పీక్ సమయంలో ఉండే ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. విద్యుత్ వ్యవస్థపై అనవసర భారం తగ్గుతుంది. అధిక డిమాండ్ సమయంలో అనవసర వినియోగాన్ని తగ్గించడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ వ్యవస్థలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి అవకాశం ఉంటుంది. భవిష్యత్ తరాలకు ప్రయోజనం,విద్యుత్‌ను వృథా చేయకుండా అవసరమైనంత మాత్రమే వినియోగించడం ద్వారా భవిష్యత్ తరాల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వనరులను బాధ్యతా యుతంగా వినియోగించవచ్చు. పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు ,విద్యుత్ అవసరాన్ని సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా ఇంధన వనరులపై ఒత్తిడిని తగ్గించడంలో, పర్యావరణ పరిరక్షణలో వినియోగదారులు తమ వంతు పాత్ర పోషించవచ్చన్నారు. పరికరాల జీవితకాలం పెరిగే అవకాశం. విద్యుత్ పరికరాలను సరైన విధంగా, అవసరమైన సమయంలో మాత్రమే ఉపయోగించడం, వాటిని క్రమం తప్పకుండా నిర్వహించడం వల్ల పరికరాల పనితీరు మెరుగుపడి వాటి జీవితకాలం పెరిగే అవకాశం ఉంటుంది. పొదుపు చేసిన ప్రతి యూనిట్ విలువైనదే. "ఒక కుటుంబం రోజుకు కొద్దిగా విద్యుత్ పొదుపు చేయడం చిన్న విషయంగా కనిపించవచ్చు. కానీ అదే అలవాటును లక్షలాది కుటుంబాలు పాటిస్తే మొత్తం విద్యుత్ డిమాండ్‌పై గణనీయమైన ప్రభావం ఉంటుంది. విద్యుత్ పొదుపు ద్వారా కుటుంబానికి ఆర్థిక ప్రయోజనం, విద్యుత్ వ్యవస్థకు సహకారం, భవిష్యత్ తరాలకు మేలు కలుగుతుంది" అని సూపరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు. విద్యుత్ పొదుపును ఒకరోజు కార్యక్రమంగా కాకుండా రోజువారీ జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని ఆయన సూచించారు. విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం ప్రతి వినియోగదారుడి బాధ్యత అని ఎస్ఈ అన్నారు.



# మాత శిశు మరణాలు సంభవించకుండా వైద్యాధికారులు దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ కె.హరిత

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22(జనంసాక్షి ):**జిల్లాలో మాత శిశు మరణాలు జరగకుండా వైద్యులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో కలిసి వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఎ.ఎన్.ఎం.లు, ఆశా కార్యకర్తలు, మాతా మరణాలు జరిగిన కుటుంబ సభ్యుల సమక్షంలో గత సంవత్సరం 5 మాత మరణాలపై సమీక్ష నిర్వహించి మాత మరణాలు సంభవించిన కారణాలపై వైద్య అధికారులు సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాత శిశు మరణాల నివారణకు వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. గర్భం దాల్చిన మహిళకు ప్రతినెల వైద్య పరీక్షలు, స్కానింగ్ చేయించాలని, పోషకాహారం అందించాలని, రక్తహీనతతో బాధపడే వారిని గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. గర్భం దాల్చిన మహిళలకు సుఖ ప్రసవం జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, సురక్షిత ప్రాంతానికి తరలించాలని తెలిపారు. వైద్యులు అందించే సూచనలను ప్రతి



గర్భిణీ పాటించేలా వైద్య సిబ్బంది వారికి అవగాహన కల్పించాలని, హై రిస్క్ కలిగిన గర్భిణులను ముందే ఆసుపత్రులకు తరలించాలని తెలిపారు. ప్రసవం జరిగిన తర్వాత బాలింతలు పాటించవలసిన అంశాలపై అవగాహన కల్పించి, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఎ. ఎన్. ఎం.లు, ఆశా కార్యకర్తలు, మాత మరణాలు జరిగిన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రధాన పంటల్లో వ్యాధి నిర్ధారణ క్షేత్ర పర్యటనలు నిర్వహించిన శాస్త్రవేత్తల బృందం

**టేకుమట్ల సెప్టెంబర్ 22 జనంసాక్షి ::**తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ( టి ఆర్ వి కె ), జయశంకర్ భూపాలపల్లి ఆధ్వర్యంలో జిల్లాలోని టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాల్లో పత్తి, వరి, కంది, పసుపు మిరప పంటల్లో వ్యాధి నిర్ధారణ క్షేత్ర పర్యటనలు శాస్త్రవేత్తల బృందం నిర్వహించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులతో నేరుగా మాట్లాడి పంటల పరిస్థితిని పరిశీలించారు. వివిధ పంటల్లో పురుగులు, తెగుళ్ళు, పోషక లోపాలు ఇతర సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి నివారణకు శాస్త్రీయ సూచనలు అందించారు. రైతులు పంటలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన యాజమాన్య చర్యలు చేపట్టాలని సూచించారు.పత్తి పంటలో రసంపీల్చే పురుగుల యాజమాన్యానికి సల్ఫాక్సాఫ్లోర్ 0.5 మి.లీ./లీటరు లేదా అఫిడోపైరోపెన్ 2 మి.లీ./లీటరు లేదా స్పైరోటెట్రామాట్ ం ఇమిడాక్లోప్రిడ్ 1 మి.లీ./లీటరు ం వేపనూనె (1500 పీపీఎం ) ఏ 5 మి.లీ./లీటరు చొప్పున అవసరాన్ని బట్టి పిచికారీ చేయాలని సూచించారు. రసంపీల్చే పురుగుల పర్యవేక్షణ కోసం ఎకరాకు 12 చొప్పున నీలం తెలుపు స్టిక్కీ ట్రాప్స్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అలాగే పింక్ బోల్‌వార్మ్ (గులాబీ రంగు కాయతొలుచు పురుగు) నివారణకు ఎకరాకు 4--5 లింగకర్షక బుట్టలు ఏర్పాటు చేసి పురుగు ఉధృతిని పర్యవేక్షించాలని సూచించారు. అవసరాన్ని బట్టి ఎమామెక్టిన్ బెంజోయేట్ ఏ 0.4 గ్రా./లీటరు వేపనూనె లేదా ఫ్లూబెండియామైడ్ 0.2 మి.లీ./లీటరు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ./లీటరు చొప్పున పిచికారీ చేయాలని సూచించారు.వరి పంటలో మోగి పురుగు నివారణకు క్లోరాంట్రానిలిప్రోల్ ఏ 0.3 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. కంది పంటలో ఆకుముడత పురుగు (లీఫ్ వెబ్బర్ ) నివారణకు ప్రొఫెనోఫాస్ ఏ 2.0 మి.లీ./లీటరు ం వేపనూనె ఏ 5 మి.లీ./లీటరు నీటికి లేదా ఏసిఫేట్‌ను సిఫార్సు చేసిన మోతాదులో ఉపయోగించాలని సూచించారు.అదే



విధంగా పసుపు పంటలో రైజోమ్ ఫ్లై (దుంప ఈగ) నివారణకు కార్బోఫ్యూరాన్ ఎకరాకు 10 కిలోలు చొప్పున సిఫార్సు చేసిన విధంగా వినియోగించాలని సూచించారు.అదేవిధంగా మిరప పంటలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలకు అనుగుణంగా సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులు పాటించాలని, అవసరాన్ని బట్టి తగిన పురుగు, తెగులు నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. రైతులు పురుగు, తెగుళ్ల ఉధృతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, పురుగుమందులను సిఫార్సు చేసిన మోతాదులో మాత్రమే మరియు అవసరమైనప్పుడు మాత్రమే వినియోగించాలని శాస్త్రవేత్తలు సూచించారు. ఈ క్షేత్ర సందర్శనలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, జయశంకర్ భూపాలపల్లి కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ శాస్త్రవేత్తలు డా. పద్మజ, డా. వీరన్న డా. క్రాంతికుమార్ మండల వ్యవసాయ అధికారి కళ్యాణి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయులు కావలెను

- స్ట్రెంత్ కు తగిన ఉపాధ్యాయులు ఏరీ
- 10 మంది ఉపాధ్యాయులకు 5గురే ఉన్నారు
- ఇది రంగసాయిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిస్థితి

**వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 22 ( జనం సాక్షి) :**ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైనటువంటి విద్యను అందించాలని సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తున్న కూడా ఆచరణలో మాత్రం అది సాధ్యం కావడం లేదు. విద్యార్థులు ఎక్కువగా ఉన్నచోట ఉపాధ్యాయులు తక్కువగా ఉండడం. విద్యార్థులు తక్కువగా ఉన్న పాఠశాలలో ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉండడం ఇందుకు నిదర్శనం. దీంతో విద్యార్థులు ఎక్కువగా ఉండి ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నటువంటి పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు తమ చదువులు సాగక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. దీనికి ఉదాహరణగా వరంగల్ నగరంలోని కిలా వరంగల్ మండలంలో 42 వ డివిజన్ రంగసాయిపేటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సాక్ష్యంగా నిలుస్తుంది. పాఠశాలలో 228 మంది విద్యార్థులు చదువుతున్నారు ,రంగసాయిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రస్తుతం 228 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో బాలికలు 110, బాలురు 118 మంది ఉన్నారు. ఈ అకాడమీ పాఠశాల ప్రారంభించి మూడు నెలలైనా ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు తగిన విధంగా 10 మంది ఉపాధ్యాయులు ఉండాల్సింది పోయి 5 గురు పనిచేస్తున్నారు. ఎఫ్ ఎల్ ఎన్ కాంటిన్జెన్సీ స్కూల్ ఇది. అసలు ఈ పాఠశాలకు ఏడుగురు రెగ్యులర్ ఉపాధ్యాయులు, ప్రీ ప్రైమరీ 1, ఒక ఆయా, ఒక ఇన్స్ట్రక్టర్, కాంటినెన్సీ స్కూల్ కాబట్టి మరొక పోస్టు ఉండాలి. కానీ ఐదుగురు ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తుండడంతో వారిపై భారం పడుతుంది. వారికి ఎలాంటి విశ్రాంతి లేకుండా ఒక్కొక్క ఉపాధ్యాయుడు ఏడు పీరియడ్లు చెప్పడంతో తీవ్రంగా అలసిపోతున్నారు. అంతేకాకుండా విద్యార్థులు కూడా తమ సబ్జెక్టులపరంగా టీచర్ లేకపోవడంతో విద్య సాఫీగా సాగడం లేదు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు లు తమ ఆవేదన నిరసన తెలియజేస్తున్నారు. అమలు కానీ జీవో నెంబర్ 25 ,ఎక్కువ ఉపాధ్యాయులు



ఉండి తక్కువ విద్యార్థులు ఉన్నటువంటి పాఠశాలల నుండి ఉపాధ్యాయులను తక్కువ ఉపాధ్యాయులు ఉండి ఎక్కువ విద్యార్థులు ఉన్నటువంటి పాఠశాలలకు బదిలీ చేసే జీవో 25 ఉన్నా కూడా దాన్ని అమలు లో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తెలుస్తుంది. ఈనెల 16న దీనికి సంబంధించినటువంటి బదిలీలు జరిగి రంగసాయిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులు బదిలీ అయినా కూడా ఇంకా రిపోర్టు చేయకపోవడం కనిపిస్తుంది. దీనికి కారణం కొన్ని ఉపాధ్యాయ సంఘాలు అడ్డుపడుతున్నట్లు సమాచారం. ఈ విషయంలో డిఇఓ సీరియస్ గా తీసుకొని జీవో ప్రకారం ఉపాధ్యాయులను స్ట్రెంత్ ఎక్కువగా ఉన్నటువంటి పాఠశాలలకు బదిలీ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉపాధ్యాయుల కొరతపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ ను వివరణ అడగగా పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్న సంగతి వాస్తవమే అన్నారు. దీంతో ఉన్న ఉపాధ్యాయుల మీద పని ఒత్తిడి పడుతుందని తెలిపారు. పాఠశాలకు జీవో 25 ప్రకారం మరి కొంతమంది ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని కోరారు. ఇదే విషయమై ఎంఈఓ వెంకటయ్యను వివరణ అడిగేందుకు ప్రయత్నించగా ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఏది ఏమైనా ఇప్పటికైనా డీఈవో స్పందించి రంగసాయిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సరిపడే విధంగా ఉపాధ్యాయులను నియమించాలని ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు కోరుతున్నారు.

## ఎల్కతుర్తి రైతు వేదికలో రైతు నేస్తంకు బారి స్పందన

### వ్యవసాయ సంచాలకులు.విజయ్ చందర్

**జనం సాక్షి ఎల్కతుర్తి ::** జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చందర్ సహాయ సంచాలకులు ఆదిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఇంద్రసేనారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షించారు ఈ కార్యక్రమంలో గౌరవ వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా రైతు గుర్తింపు నంబర్ కొరకు ఫార్మర్ రిజిస్టర్ చేసుకొవాలని వారు ఏఈఓ.సింగిల్ విండో చైర్మన్ ఇంద్రసేనారెడ్డినీ తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు (అవార్డ్ గ్రహీత) హింగే భాస్కర్ ను. శాలువాతో సన్మానించిన. జిల్లా వ్యవసాయ అధికారి సహాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారి సహాయ అధికారుల



ఆధ్వర్యములో సన్మానించి వారి గొప్పతనాన్ని రైతులకు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ ఎం. రాజ్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారులు పున్నశీ చందర్, బాబు వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 22 ( జనం సాక్షి ):** పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి వేడుకలను చెన్నారావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన అందించిన సేవలను కొనియాడారు. తదనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు పర్శ కుమారస్వామి, కార్యదర్శి కందకట్ల సాంబయ్య, వెంగళ రవీందర్, కుసుమ వీరభద్రయ్య, కుసుమ సురేష్, సిద్ధ క్రాంతి, కాముని సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో కళాజాత

### చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 22 ( జనం సాక్షి):** జాగృతి పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం రాత్రి సూరిపల్లి గ్రామంలో వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతారెడ్డి ఆదేశాల మేరకు జాగృతి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ జాగృతి కళాబృందం సభ్యులు ప్రత్యేక సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. సమాజంలో జరుగుతున్న పలు అసాంఘిక కార్యకలాపాలు, నేరాలపై ప్రజలను పాటలు, నాటికలు, మ్యాజిక్ షో రూపంలో చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల పై అప్రమత్తత, రోడ్డు భద్రత నియమాలు, మహిళా రక్షణ, డయల్ 100, శాంతిభద్రతల పరిరక్షణ, సామాజిక బాధ్యత అంశాలపై గ్రామస్తులకు, గ్రామాల్లోని యువతకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం రజిత సురేష్ గౌడ్, ఉప సర్పంచ్ గాడుదుల రాజశేఖర్, వార్డు సభ్యురాలు బత్తిని కమల, కానిస్టేబుల్ యాకయ్య, పోలీస్ జాగృతి కళాబృందం సభ్యులు, గ్రామస్తులు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఉత్సవాలకు ప్రత్యేక క్రేన్



**ఖానాపూర్ సెప్టెంబర్ 22 (జనం సాక్షి)**గణేష్ నిమజ్జనం ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించడమే లక్ష్యంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో భారీ క్రైన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. మంగళవారం ప్రత్యేక క్రేన్ కు మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక దంపతులతో కౌన్సిల్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్రేన్ ఏర్పాటుతో విగ్రహాల నిమజ్జన ప్రక్రియ ఎటువంటి ఆటంకాలు లేకుండా శీఘ్రంగా పూర్తికానుంది. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల అనంతరం జరిగే నిమజ్జన కార్యక్రమం పురప్రజలకు అత్యంత కీలకమైన ఘట్టం. ఈ వేడుకను భక్తులు అత్యంత వైభవంగా, సురక్షితమైన వాతావరణంలో జరుపుకోవాలనే ఉద్దేశంతో మున్సిపల్ పాలకవర్గం ముందస్తు చర్యలు చేపట్టింది. భక్తిశ్రద్ధలతో జరిగే ఈ ఉత్సవాలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ మున్సిపల్ యంత్రాంగానికి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్ లు రాజురా సత్యం, నిర్మల రమేష్, గుమ్ముల ఆనంద్ లతోపాటు నాయకులు అంకం మహేందర్, బండి పెల్లి ప్రకాష్ గౌడ్, మేస సతీష్, గొర్రె గంగాధర్, తదితరులు పాల్గొన్నారు

# హీటర్‌తో మంటలు

## తృటిలో తప్పిన పెను ప్రమాదం



నెన్నెల, సెప్టెంబర్ 22 (జనం సాక్షి)నెన్నెల: మండల కేంద్రంలోని 7వ వార్డులో మంగళవారం స్వల్ప అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కుంట బాపు ఇంట్లో హీటర్ ఆన్‌లో ఉండగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో హీటర్‌ను ఆఫ్ చేయడం మరిచిపోయారు. తిరిగి కరెంట్ రావడంతో హీటర్ వేడెక్కి సమీపంలో ఉన్న కట్టెలకు మంటలు అంటు కున్నాయి. ఇంట్లో నుంచి పొగలు రావడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే ఏఎల్ఎం ప్రకాశ్‌కు సమాచారం అందించడంతో ఆయన సబ్‌స్టేషన్‌కు ఫోన్ చేసి విద్యుత్ సరఫరా నిలిపివేయించారు. అనంతరం మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పింది.

# చౌటపల్లిలో ఘనంగా గణపతి నవరాత్రి ఆటల పోటీల బహుమతుల ప్రదానం



తాండూర్, సెప్టెంబర్ 22(జనం సాక్షి)మంచిర్యాల జిల్లా : తాండూర్ మండలం చౌటపల్లి గ్రామపంచాయతీలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల బహుమతి ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో యువతను ప్రోత్సహించడానికి ఇలాంటి క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు గ్రామాల్లో భక్తిభావంతో పాటు ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శాలిగామ బానయ్య, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన శంకర్ , వార్డు మెంబర్ రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమయ్య, మాజీ సర్పంచ్ చీమల శంకర్, 'మన గణపతి మన బాధ్యత' కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

## మంచిర్యాల రూరల్ సీఐ రవీందర్




నస్పూర్(జనంసాక్షి):గణేష్ నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసుల సూచనలు,నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని మంచిర్యాల రూరల్ సీఐ జి.రవీందర్ సూచించారు. నస్పూర్ పట్టణంలోని గణేష్ మండపాల నిర్వాహకులతో మంగళవారం సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిమజ్జనం రోజున కేటాయించిన క్రమ సంఖ్య ప్రకారం పూజా కార్యక్రమాలను పూర్తి చేసుకుని నిర్ణీత సమయానికి నిమజ్జన స్థలానికి చేరుకోవాలని సూచించారు. ఊరేగింపు మార్గంలో విద్యుత్ తీగల విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. భక్తి కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కావాలని సూచించారు. ఊరేగింపు సమయంలో ఎలాంటి ఇబ్బంది ఎదురైనా,పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఎం.డి.తహసీనుద్దీన్.పోలీస్ సిబ్బంది గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి

## అధికారులతో సమీక్ష సమావేశం, నిర్ణీత గడువు లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశం



కాళేశ్వరం , సెప్టెంబర్ 22 , ( జనం సాక్షి ) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనులతో పాటు గోదావరి పుష్కరాల ఏర్పాట్లను వేగవంతం చేసి వచ్చే ఏప్రిల్ నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం కాళేశ్వరంలోని ఆలయ కార్య నిర్వహణ అధికారి కార్యాలయంలో మంగళవారం ఆయన రెవెన్యూ, పోలీస్, అటవీ,దేవాదాయ, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పీఆర్, విద్యుత్తు, ఆర్ డబ్ల్యు ఎస్, ఆర్టీసీ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. 200 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఇప్పటికే ప్రారంభమైన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా రాజీపడరాదని స్పష్టం చేశారు. దేవుడి నిధుల వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 1,000 కోట్ల అంచనా వ్యయంతో గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని మంత్రి తెలిపారు. కాళేశ్వరం క్షేత్రానికి ఉన్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని పుష్కరాల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అభివృద్ధి పనులకు అవసరమైన మట్టి సేకరణతో పాటు ఇతర అనుమతుల ప్రక్రియను అటవీ శాఖ అధికారులు సమన్వయంతో వేగవంతం చేయాలని కోరారు. పనుల ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంజినీరింగ్ అధికారులు కాళేశ్వరం లోనే ఉంటూ పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పనుల పురోగతిని కాటారం సబ్ కలెక్టర్ గౌరవ్ శర్మ ఎప్పటికప్పుడు పరిశీలించి, అవసరమైన సమన్వయం చేయాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి కాళేశ్వరం క్షేత్ర ప్రాశస్త్యాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం కాళేశ్వరం విచ్చేసిన ఆయన ముందుగా ఆది ముక్తేశ్వర స్వామి ఆలయం , బాలాలయం లను దర్శించుకున్నారు. దర్శనానికి విచ్చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఎస్పి సంకీర్త్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, దేవాలయ చైర్మన్ మోహన్ శర్మ,ధార్మిక సలహాదారు గోవిందహరి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య శ్రీ ఆదిముక్తీశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించగా, మంత్రి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం బాలాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, ధార్మిక సలహాదారు గోవింద హరి, అటవీశాఖ అధికారి కిష్టా గౌడ్, కాటారం సబ్ కలెక్టర్ గౌరవ్ శర్మ, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి,ఉపాధిహామీ పథకం రాష్ట్ర డైరెక్టర్ దండు రమేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, దేవాలయ శిల్పి స్థపతి బాలసుబ్రహ్మణ్యం, ఆర్కి టెక్చర్ సూర్య నారాయణ మూర్తి, సర్పంచ్ మోహన్ రెడ్డి,దేవాలయ చైర్మన్ మోహన్ శర్మ, ఆలయ ఈవో మహేష్ ,కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పంతగాని తిరుమల, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి, దేవస్థానం డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవాదాయ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, విద్యుత్, ఆర్ అండ్ బి, ప్రణాళిక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి నిరోధక శాఖకు అధికారులకు చిక్కిన గ్రామ పాలన అధికారి

## కరీంనగర్ లోని ఏసీబీ ప్రత్యేక కోర్టుకు తరలించిన అధికారులు



భీమిని సెప్టెంబర్ 22 జనం సాక్షి::భీమిని మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో గ్రామ పాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న దుర్గం దుర్గాప్రసాద్ ఓ రైతు భూమిని సాదా బైనామా ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయడం కోసం లక్ష 80 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. సదరు బాధితుడు మహమ్మద్ ఫకీర్ అంత లచ్చమిచ్చుకోలేనని చెప్పడంతో లక్ష 30 వేల రూపాయలు ఇవ్వాలని లేకపోతే పని చేయాలని చెప్పడంతో భూ బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ దీంతో ఏసీబీ అధికారులు మాటు వేసి రెడ్ హ్యాండెడ్ గా పెద్దపేట రహదారిపై లంచం తీసుకుంటుండగా అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం జిపిఓ దుర్గాప్రసాద్ పెద్దపేట గ్రామానికి చెందిన పకీర్ నుంచి సాదా బైనామ ద్వారా భూమిని విరాస చేయడానికి 1,80,000 డిమాండ్ చేశాడని అంత ఇచ్చుకోలేనని చెప్పడంతో 1,30,000 ఇవ్వాలని లేకపోతే పని చేయనని తెల్చి చెప్పడంతో బాధితుడు సమాచారం అందించాడని అతని సమాచారం మేరకు మాటువేసి లంచం తీసుకుంటుండగా అదుపులోకి తీసుకున్నామని ఏ వన్ దుర్గ ప్రసాద్ ఎటు అయిన పోతరాజుల రాజేందర్ ద్విచక్ర వాహనంపై పెద్ద పేట జగ్గయ్యపేట మధ్యలో రహదారిపై బాధితుడు ఫకీర్ రాజేందర్ కు డబ్బులు అందజేస్తుండగా అదుపులోకి తీసుకోవడం తో పాటు రసాయనిక పరీక్ష నిర్వహించగా గులాబీ రంగులోకి మారడంతో సానికూడా ఫలితం వచ్చిందని ఇద్దరినీ అదుపులోకి తీసుకొని కరీంనగర్లోని ఏసీబీ ప్రత్యేక కోర్టు హాజరు పరచడం జరుగుతుందని ఏసీబీ అధికారులు తెలిపారు. ఏ అధికారి అయిన లంచం అడిగితే వెంటనే ఏసీబీ అధికారులను ఆశ్రయించి న్యాయం పొందాలని. ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ అధికారులు తెలిపారు

# జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు తాండవ కృష్ణ ఎంపిక



బెల్లంపల్లి, సెప్టెంబర్ 22, (జనంసాక్షి)రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన తాండవ కృష్ణ సేన జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక కావడం పట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్, పలువురు కాంగ్రెస్ నాయకులు, క్రీడాభిమానులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. క్రమశిక్షణతో కూడిన సాధన, పట్టుదలతో కృష్ణ ఈ స్థాయికి చేరుకున్నాడని అభినందించారు. ఈ సందర్భంగా జాతీయ క్రీడాకారుడిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బండి ప్రభాకర్ మాట్లాడుతు క్రీడల్లో ప్రతిభను వెలికితీయడానికి నిరంతర సాధన ఎంతో అవసరమన్నారు. తాండవ కృష్ణ రాష్ట్రస్థాయిలో ప్రతిభను ప్రదర్శించి జాతీయ పోటీలకు ఎంపిక కావడం అభినందనీ యమన్నారు. జాతీయస్థాయి పోటీల్లోను ఆత్మవిశ్వాసంతో మంచి ప్రతిభ కనబరచి పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని, క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల వంటి లక్షణాలు అలవడతాయన్నారు. తాండవ కృష్ణ మరింత ఉన్నత స్థాయికి ఎదిగి భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దేవసాని ఆనంద్, పట్టణ ప్రధాన కార్యదర్శి దెబ్బేటి రమేష్, అరకొండ మొండి, అచ్చిన సాయి కిరణ్ యాదవ్, శనిగల శంకర్, రాం శెట్టి మల్లయ్య, భూక్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు బిఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాట

### మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్‌ను అడ్డుకున్న పరిస్థితి



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 22 (జనం సాక్షి)** వరంగల్ నగరంలోని ఎంజీఎం హాస్పిటల్ వద్ద మంగళవారం ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇటీవల ఎంజీఎం హాస్పిటల్ ఆరోగ్యశ్రీ వార్డులో స్లాబ్ పై పెచ్చులు ఊడిపడి పలువురు పేషంట్లకు గాయాలు కాగా వారిని పరామర్శించేందుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ తో పాటు కార్యకర్తలు నాయకులు ఎంజీఎం హాస్పిటల్ వద్దకు వచ్చారు. అయితే హాస్పిటల్కు సంబంధించినటువంటి అన్ని గేట్లు మూసివేసి పోలీసులు బందోబస్తు నిర్వహిస్తుండడం గమనించిన బి.ఆర్.ఎస్ శ్రేణులు మార్చురీ నుండి ఎంజీఎం లోపటికి వెళ్ళేందుకు ప్రయత్నం చేయగా అక్కడ ఉన్నటువంటి పోలీసులు అడ్డుకోవడం జరిగింది. దీంతో ఇటు పోలీసులకు అటు వినయ భాస్కర్ , బి ఆర్ ఎస్ శ్రేణుల తో తీవ్ర తోపులాట వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో వినయ భాస్కర్ కాలుకు గాయమైనట్లు సమాచారం. అయితే పోలీసులు ఎంజీఎం లోకి వెళ్లకుండా వీరిని అడ్డుకోవడంతో పోతన రోడ్లో రాస్తారోకో చేసే నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వినయభాస్కర్ మాట్లాడుతూ తమ శాంతియుతంగా ఎంజీఎం కు వెళ్లి బాధితులను పరామర్శించేందుకు వెళ్లగా పోలీసులు అడ్డుకోవడం సరైంది కాదని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో 1100 కోట్ల తో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అయితే తీవ్ర అస్వస్థతకు గురైనటువంటి వినయ్ భాస్కర్ చికిత్స కోసం హజార హాస్పిటల్ లో చేరారు. ఈ కార్యక్రమంలో రాచర్ల రాము, సదాంత్, కుమారస్వామి, రమేష్, చందు గౌడ్, ఫీర్మాజ్, అనిల్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



**కాళేశ్వరంసెప్టెంబర్ 22 , ( జనం సాక్షి)** పుష్కరాల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదించిన నూతన తీర్థాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాల కల్పనకు అవసరమైన రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సిరొంచ--కాటారం ప్రాంతంలో ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు.అంతర్ రాష్ట్ర వంతెన నుంచి ప్రధాన ఘాట్ వరకు సుమారు 2 కిలోమీటర్లు, సరస్వతీ ఘాట్ నుంచి పక్షి తీర్థం వరకు 0.8 కిలోమీటర్ల పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఐదు తీర్థాల ప్రతిపాదిత స్థలాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో భక్తులకు అవసరమైన మౌలిక వసతులు, రహదారి సౌకర్యాలపై అధికారులతో చర్చించారు.అనంతరం ఆది ముక్తేశ్వర దేవాలయం నుంచి సరస్వతీ ఘాట్ వరకు భూసేకరణ పూర్తయిన శాశ్వత రహదారి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్దేశిత ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నిమజ్జన ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు అంతరాష్ట్ర వంతెన సమీపంలో వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం కేటాయించిన ప్రాంతాన్ని కూడా అదనపు కలెక్టర్ పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన భద్రతా చర్యలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం కన్నెపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే పనులను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సర్వే సిబ్బందికి స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, మండల సర్వేయర్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# చురుగ్గా సాగుతున్న ఆలయ పునర్ నిర్మాణ పనులు




**కాళేశ్వరం , సెప్టెంబర్ 22 , ( జనం సాక్షి ).** దక్షిణ కాశీగా, త్రిలింగ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని పూర్తిగా నూతనంగా రాతి తో కూడిన కృష్ణశిలలతో పునర్నిర్మిస్తున్నారు. పునర్నిర్మాణ పనుల కోసం భారీ రాతి శిలలు కాళేశ్వరానికి చేరుకున్నాయి. ఆలయ ప్రాకారాలు, మంటపాలు, గర్భగుడికి సంబంధించిన నిర్మాణాల కోసం తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ వంటి వివిధ ప్రాంతాల నుంచి నాణ్యమైన కృష్ణశిలలను లారీల ద్వారా తరలిస్తున్నారు. కాకతీయుల మరియు చాళుక్యుల కాలం నాటి శిల్పకళా వైభవం ఉట్టిపడేలా అనుభవజ్ఞులైన శిల్పులతో ఈ రాళ్లను చెక్కి ఆలయ పునర్నిర్మాణంలో ఉపయోగించనున్నారు. ఇటీవల ఆలయ పరిసరాల అభివృద్ధి పనుల తవ్వకాల్లో కూడా గర్భగుడిని ఆనుకుని ఉన్న కాకతీయుల కాలం నాటి కొన్ని ప్రాచీన రాతి స్తంభాలు బయటపడ్డాయి. ఈ ఆలయ పునర్నిర్మాణం, ఆధునిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం రూ. 198 కోట్లు మంజూరు చేసింది. అదనంగా అష్టతీర్థాల అభివృద్ధి కోసం మరో రూ. 60 కోట్లు కేటాయించారు. పాత ఇటుక, సిమెంట్ కట్టడాలు, మండపాలు మరియు ప్రాకారాల స్థానంలో వందల సంవత్సరాల పాటు శాశ్వతంగా



నిలిచిపోయేలా పూర్తిగా రాతి కట్టడాలతో సరికొత్త మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆలయాన్ని నిర్మిస్తున్నారు. భారీ రాతి శిలలతో ఆలయ నిర్మాణం చేపడుతున్నందున, పునాది గట్టితనం కోసం గర్భగుడి పరిసర ప్రాంతాల్లో 30 నుంచి 40 ఫీట్ల మేర డ్రిల్లింగ్ చేసి శాస్త్రీయంగా మట్టి పరీక్షలు నిర్వహించారు. ఈ పునర్నిర్మాణ ప్రక్రియ మరియు ఆగమ శాస్త్ర డిజైన్ల కోసం శృంగేరి శారదా పీఠం నుంచి ముందస్తు అనుమతులు, మార్గదర్శకాలను తీసుకున్నారు. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా గర్భగుడి, శుభానంద దేవి ఆలయం, సరస్వతీ ఆలయం, అనివెట్టి మండపాలతో పాటు చుట్టుపక్కల ఉన్న పాత నిర్మాణాల కూల్చివేత ప్రక్రియను నిపుణుల సమక్షంలో విజయవంతంగా పూర్తి చేశారు. ప్రధాన గర్భగుడి పనుల దృష్ట్యా భక్తుల దర్శనాల కోసం ఆలయ అధికారులు ఆది ముక్తీశ్వరాలయంలో తాత్కాలికంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 2027 జూలైలో జరిగే గోదావరి పుష్కరాల నాటికి ఈ రాతి నిర్మాణ పనులన్నింటినీ పూర్తి చేసి, కుంభాభిషేకం నిర్వహించి సరికొత్త వైభవంతో భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. నూతనంగా నిర్మిస్తున్న ఈ రాతి ఆలయం ఒకేసారి సుమారు 25,000 మంది భక్తులు దర్శించుకునేలా సకల వసతులతో రూపుదిద్దుకుంటోంది.

## ప్రపంచ పర్యాటక దినోత్సవ పోటీల్లో తాడిచర్ల కళాశాల విద్యార్థుల ప్రతిభ



**మల్హర్,సెప్టెంబర్22(జనంసాక్షి)**ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువ టూరిజం క్లబ్ పోటీల్లో తాడిచర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు.డాక్యుమెంటరీ విభాగంలో శివమణి, సందేశ్, ఈశ్వర్ విజయం సాధించగా, వ్యాసరచన విభాగంలో బి.స్వేత,హారిక విజేతలుగా నిలిచారు.లవిద్యార్థులు మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ విజయదేవి ప్రోత్సాహం, మార్గదర్శకత్వంతో ఈ పోటీల్లో పాల్గొని తాము ప్రతిభను చాటాము అని తెలిపారు. జిల్లా స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమం లో అధ్యాపకులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్



**కాళేశ్వరం , సెప్టెంబర్ 22 , ( జనం సాక్షి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం అంతర్రాష్ట్ర బ్రిడ్జి వద్ద గణపతి నిమజ్జనం కొరకు క్రేన్లను , గజ ఈతగాళ్ల ను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం గణపతి నిమర్జనం ఉన్నందున రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి నిమజ్జనానికి పలు వినాయక విగ్రహాలను భక్తులు కాళేశ్వరం తీసుకు వస్తుంటారు.గత రెండు సంవత్సరాలుగా అంతరాష్ట్ర వంతెన వద్ద నిమజ్జనం ఏర్పాట్లు చేస్తున్నారు.వంతెనపై ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేసి వాటి పైనుంచి వినాయక విగ్రహాలను నీటి లోనికి నెట్టి వేస్తున్నారు. అయితే అంతరాష్ట్ర వంతెన పై భారీ క్రేన్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా నిమజ్జనం ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుతున్నారు. మంగళవారం భూపాల్ పల్లి జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మరియు డి ఎల్ పి ఓ మల్లికార్జున్ రెడ్డి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. వారి వెంట ఎంపీడీవో ఏ. రవీంద్రనాథ్ , కాళేశ్వరం పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## సివిల్ ఆస్పత్రి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కార్యదర్శి భూక్యా నవీన్



**చిట్యాల, సెప్టెంబర్ 22( జనం సాక్షి):**మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డివైఎఫ్ఐ జిల్లా నాయకత్వం డిమాండ్ చేసింది. ఈ మేరకు భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భూక్యా నవీన్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా భూక్యా నవీన్ మాట్లాడుతూ.. సివిల్ ఆస్పత్రికి ప్రతిరోజూ స్థానిక మండల ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాది మంది రోగులు వస్తుంటారని, అయితే అక్కడ కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో గత ఆరు నెలలుగా వాటర్ ఫిల్టర్ పనిచేయకపోవడంతో రోగులు, వారి బంధువులు బయటి నుంచి నీరు కొనుగోలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. వెంటనే స్వచ్ఛమైన తాగునీటి సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యంతో పాటు ప్రాథమిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు.అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో ఆస్పత్రిని పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డివైఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిమ్స్‌లో పసికందుల మృతి

**రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి: ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**



నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 22,(జనంసాక్షి ): ఆదిలాబాద్ రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంలో ముగ్గురు పసికందులు మృతి చెందడంపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రులు పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రాణాధారంగా ఉండాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఘటనపై వెంటనే కమిటీ ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.మృతి చెందిన ముగ్గురు పసికందుల కుటుంబాలకు ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కోరారు.

## కాల్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీ



దిలావర్‌పూర్, సెప్టెంబర్ 22 (జనం సాక్షి):దిలావర్‌పూర్ మండలం కాల్వ గ్రామ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాల్వ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీ కానుకల లెక్కింపును మంగళవారం ఆలయ ప్రాంగణంలో పర్యవేక్షకుల సమక్షంలో చేపట్టారు. శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా మొత్తం రూ. 5,53,490 నగదు సమకూరినట్లు ఆలయ చైర్మన్ అంగూర్ మహేందర్ వెల్లడించారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఈవో బాపిరెడ్డి, కదిలి ఈవో రాజేష్, జూనియర్ అసిస్టెంట్ మాధవరావు పటేల్, పూజారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మేకల కాపరిపై ఎలుగుబంటి దాడి తీవ్ర గాయాలు



ఖానాపూర్ సెప్టెంబర్ 22 (జనం సాక్షి)మండలంలోని గంగాయిపేట ప్రాంతలో మేకల కాపరి పెంద్రం లక్ష్మణ్‌పై ఎలుగుబంటి దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. మంగళవారం లక్ష్మణ్ అటవీ ప్రాంతంలో మేకలు మేపుగుతుండగా ఎలుగుబంటి అకస్మాత్తుగా వచ్చి దాడి చేసింది. దాడిలో అతని తొడ భాగానికి తీవ్ర గాయమైంది. లక్ష్మణ్ కేకలు వేయడంతో అతని వెంట ఉన్న కుక్కలు ఎలుగుబంటిని చుట్టుముట్టి తరిమి కొట్టాయి. గాయపడిన లక్ష్మణ్‌ను కుటుంబ సభ్యులు ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితుడి కుటుంబం విజ్ఞప్తి చేస్తోంది.

## ఆరోగ్యానికి నియమబద్ధమైన జీవితం ముఖ్యం



నిర్మల్ రూరల్, సెప్టెంబర్ 22,(జనంసాక్షి ) నియమబద్ధమైన జీవనశైలితోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, న్యూరోథెరపిస్ట్ డా. ఉమేష్ గుప్తా అన్నారు. ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న మోకాళ్ల నొప్పుల ఉచిత వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. వంటింటి దినుసులతో పాటు ఆయుర్వేద మందులతో చికిత్స అందిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్న నేపథ్యంలో శిబిరానికి రోజురోజుకూ రోగుల సంఖ్య పెరుగుతోందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు అల్లోల మురళీధర్ రెడ్డి, వినోదమ్మలు డా. ఉమేష్ గుప్తాను అభినందించారు. గురుమూర్తి, వేణుగోపాల్ రెడ్డి తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా కొనసాగాలి

**ఊరేగింపు లలో డీజేలకు ఎలాంటి అనుమతి లేదు**



జైనూర్, సెప్టెంబర్ 22(జనం సాక్షి)గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని జైనూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ గారు కోరారు. నిమజ్జనం ర్యాలీతో పాటు నిమజ్జనం జరిగే ప్రదేశంలో పోలీస్ ఫోర్స్‌కు సహకరించాలని సూచించారు.మంగళవారం జైనూర్ పోలీస్ స్టేషన్ నుంచి జైనూర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారులతో పాటు వివిధ వీధుల్లో జైనూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ ఎస్సై రవికుమార్, సిర్పూర్-(యు) ఎస్సై కొమురయ్య, లింగాపూర్ ఎస్సై సురేష్, ఆర్ఎస్ఐ మోహన్ మరియు ఏ ఆర్ ఎస్ ఐ తో పాటు పోలీస్ సిబ్బంది, అందరు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. డీజేలకు ఎలాంటి అనుమతి లేదని, ఎవరూ డీజేలను వినియోగించరాదని స్పష్టం చేశారు. మద్యం సేవించి ర్యాలీలో పాల్గొని అవాంఛనీయ ఘటనలకు కారణమయ్యే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.నిమజ్జనం ర్యాలీతో పాటు నిమజ్జనం స్పాట్ వద్ద విధులు నిర్వహించే పోలీస్ ఫోర్స్‌కు గణేష్ ఉత్సవ కమిటీలు, యువకులు, భక్తులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ రమేష్ సూచించారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్ల పంపిణీ



తాండూర్, సెప్టెంబర్ 22(జనం సాక్షి)మంచిర్యాల జిల్లా :తాండూర్ మండలంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా తాండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఇద్దరు క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. చికిత్స పొందుతున్న సమయంలో రోగులకు సరైన పౌష్టికాహారం అందించాలనే సదుద్దేశంతో దాతల సహకారంతో ఈ కిట్లను సమకూర్చారు.స్థానిక తాండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రూన్సీరాణీ చేతుల మీదుగా ఈ పోషకాహార కిట్లను రోగులకు అందజేశారు. బెల్లంపల్లి టీబీ యూనిట్ ఎస్టీఎస్ శశికాంత్, హెల్త్ విజిటర్ వెంకటేశం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కిట్ల పంపిణీకి ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారి డాక్టర్ శిరీష దాతగా వ్యవహరించి తన సహకారాన్ని అందించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ.. క్షయ వ్యాధి నిర్మూలనలో మందులతో పాటు పోషకాహారం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని, రోగులు వీటిని సద్వినియోగం చేసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ప్రోత్సాహంతో, జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రూన్సీరాణీ, డాక్టర్ శిరీష, హెల్త్ సూపర్వైజర్లు , హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్ఎం మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం నిల్వకు గోదాములను గుర్తించి యాప్‌లో నమోదు చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**



మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 22, జనం సాక్షి::జిల్లాలో ధాన్యం నిల్వకు అందుబాటులో ఉన్న గోదాములు, ఇతర నిల్వ సామర్థ్యాన్ని గుర్తించి సంబంధిత యాప్‌లో వివరాలు నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, మేనేజర్ శ్రీకళలతో కలిసి ఎస్‌డబ్ల్యుసి గోదాముల మేనేజర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అందుబాటులో ఉన్న గోదాముల నిల్వ సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో గుర్తించి, వివరాలను యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ధాన్యం సేకరణకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా అవసరమైన నిల్వ స్థలాలను గుర్తించి అందుబాటులో ఉంచాలని తెలిపారు.అనంతరం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సామర్థ్యానికి అనుగుణంగా రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యం సిఎంఆర్ డెలివరీలను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. సిఎంఆర్ డెలివరీలో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.వానాకాలం 2026–27 సీజన్‌కు సంబంధించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులు, మెప్మా, డి.సి.ఎం.ఎస్. ప్రతినిధులతో ధాన్యం సేకరణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ, అవసరమైన అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ధాన్యం సేకరణ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి తీసుకోవలసిన చర్యలు, పాటించవలసిన నిబంధనలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ధాన్యం సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలను నెలాఖరులోగా సిద్ధం చేసుకోవాలని సూచించారు. సేకరణ కేంద్రాల ఏర్పాటుకు తక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాలను (లో-లైయింగ్ ఏరియాలు) ఎంపిక చేయరాదని, సేకరణ కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో సివిల్‌సి అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం

**బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు**



బెల్లంపల్లి, సెప్టెంబర్ 22, (జనంసాక్షి)ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పట్టణ పరిధిలో మొత్తం 105 గణేష్ విగ్రహాలు కొలువుదీరాయని, వీటన్నింటినీ స్థానిక పోచమ్మ చెరువులో నిమజ్జనం చేసేలా ప్రణాళిక రూపొందించామన్నారు. . నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ మండపాల నిర్వాహకులు సమయపాలన పాటించి, త్వరగా నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేసుకునేలా సహకరించాలని కోరారు. ప్రజలు, యువకులు సంయమనం పాటిస్తూ చిన్నపిల్లలు, వృద్ధులు నిమజ్జనం చోటుకి అనగా పోచమ్మ చెరువు వద్దకి రాకుండా చూసుకోవాలన్నారు. వినాయక నిమజ్జనం అనంతరము ఆ వినాయకునికి సంబంధించిన ప్రజలు ఇంటికి చేరేవరకు ఆర్గనైజర్లు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రజలందరూ కూడా ఇళ్ల వద్దకు క్షేమంగా రావాలని కోరుకుంటూ క్షేమంగా వచ్చేలా చూసుకునే బాధ్యత ఆర్గనైజర్ల మీద ఉందని తెలిపారు.

# రూ.1.43 కోట్లతో అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌కు శంకుస్థాపన

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని జిల్లా కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 22 (జనం సాక్షి) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పెద్దమ్మగడ్డ కాలనీకి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రూ. 1.43 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌కు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ తో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పెద్దమ్మగడ్డ ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని వెనుకబడిన ప్రాంతంగా ఉందన్నారు. గతంలో ఈ ప్రాంతాన్ని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకున్నారే తప్ప, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలనే ఆలోచనతో ఎవరూ ముందుకు రాలేదని పేర్కొన్నారు. ప్రజలకు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ఈ అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. సుమారు రూ. 1.43 కోట్లతో నిర్మిస్తున్న ఈ ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండేలా, శాశ్వతంగా వైద్య సేవలు అందేలా సంబంధిత అధికారులతో ఇప్పటికే మాట్లాడినట్లు వెల్లడించారు. పెద్దమ్మగడ్డ అభివృద్ధికి హెల్త్ సెంటర్‌తో పాటు రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కూడా ప్రాధాన్యత ఇస్తామని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను కూడా పరిశీలించి, అందుకు అవసరమైన నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య,జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అన్ని అనుమతులు ఉన్న ఈ అడ్డంకులు ఎందుకు

### గ్రామ ప్రథమ పౌరుడు ఆర్థికంగా డిమాండ్ చేస్తున్నాడు

### మీడియా సమావేశంలో కాంట్రాక్టర్ వెల్లడి




**నడికూడ సెప్టెంబర్ 22 (జనం సాక్షి) :** నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామ పరిధిలోని సాకి రేవుగుట్టలో మైనింగ్ పనులకు స్థానిక సర్పంచ్ అడ్డంకులు సృష్టిస్తూ ఆర్థికంగా డిమాండ్ చేస్తున్నారని క్రీస్తు జ్యోతి కాంట్రాక్టర్ బరిగెల కుమారస్వామి . బరిగెల రాధికతో కలిసి మీడియా సమావేశంలో ఆరోపించారు ఈ సందర్భంగా మంగళవారం నడి కూడ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ నందు కాంట్రాక్టర్ పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ క్రీస్తు జ్యోతి పేరుతో కాంట్రాక్ట్ తీసుకుని, సుమారు మూడు ఎకరాల్లో టెండర్ ద్వారా మైనింగ్ అనుమతులు పొందినట్లు తెలిపారు. అనుమతులకు అనుగుణంగా పనులు చేపట్టేందుకు టిప్పర్లతో రహదారికి మొరం పోస్తుండగా స్థానిక సర్పంచ్ కొంగంటి తిరుపతి అడ్డుకుని, గ్రామస్తులను రెచ్చగొడుతున్నారని కుమారస్వామి రాధిక పేర్కొన్నారు. చుట్టుపక్కల రైతులకు ఇబ్బందులు కలుగుతాయంటూ తమపై ఒత్తిడి తెస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. మైనింగ్ పనుల వల్ల చుట్టుపక్కల రైతులకు, గుట్టపై ఉన్న దేవాలయాలకు, సమీపంలోని వాగుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పూర్తి బాధ్యత తీసుకుంటామని కాంట్రాక్టర్ తెలిపారు. తమకు మంజూరైన అనుమతుల పరిధిలో, నిర్దేశించిన హద్దులు దాటకుండా మాత్రమే పనులు చేపడతామని స్పష్టం చేశారు. గ్రామస్తులు వాస్తవాలను గమనించి తమకు సహకరించాలని కుమారస్వామి రాధిక కోరారు. దళిత కాంట్రాక్టర్లను ఎదిగనివ్వకుండా ఇలాగనే అడ్డంకు గురి చేస్తే అదే గ్రామంలో సాకి రేవు గుట్టపై కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటామని తెలిపారు ఇప్పటికే అనుమతులతో పెద్ద మొత్తంలో ఖర్చు చేయడం జరిగిందని ఇప్పుడు పనులు చేపట్టకుంటే కుటుంబం మొత్తం రోడ్డున పడే కాలం వస్తుందని మా కుటుంబానికి మరణమే శరణ్యమా అనే విధంగా ఉందని కాంట్రాక్టర్ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలను ఓసిగొలిపి అడ్డంకులు చేస్తున్నారని ఆరోపించారు

# పేషెంట్ల సహాయకుల సౌకర్యార్థం వెయిటింగ్ హాల్

### వెయిటింగ్ హాలును ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని జిల్లా కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 22 (జనం సాక్షి) :** హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వెయిటింగ్ హాల్‌ను అన్ని వసతులతో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ప్రాంగణంలో పేషంట్ల సహాయకుల వెయిటింగ్ హాలును జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, తదితరుల సమక్షంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి రోగులు, వారి సహాయకులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మెప్మా, జీడబ్ల్యూఎంసి ఆధ్వర్యంలో వెయిటింగ్ హాల్‌ను నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆసుపత్రికి వచ్చే పేషంట్లు, వారి సహాయకులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా వెయిటింగ్ హాలు ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈ ఆసుపత్రితో తనకు ఎంతో అనుబంధం ఉందని, తాను కూడా ఇక్కడే జన్మించానని తెలిపారు. ఈ ఆసుపత్రికి చారిత్రక ప్రాధాన్యం ఉందని, ఎంతోమంది ప్రముఖులు, మేధావులు ఇక్కడే జన్మించారని గుర్తుచేశారు. అందువల్ల ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్ ఎం ఓ లు, పి పి యూనిట్ సిబ్బంది, బ్లడ్ బ్యాంక్, మదర్ మిల్క్ బ్యాంకు సిబ్బంది, పేషంట్ల అటెండెంట్లు,ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ద్వారానే అభివృద్ధి సాధ్యం



**స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 22 ( జనం సాక్షి ) :** కాంగ్రెస్ ద్వారానే అభివృద్ధి సాధ్యమని మూడో వార్డు కౌన్సిలర్ గుర్రం హైమా రమేష్ అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివుని పల్లిలో మూడోవార్డులో ఎస్సీకాలనీ వద్ద కౌన్సిలర్ గుర్రం హైమా రమేష్ మంగళవారం డ్యామేజ్ అయిన మురికి కాలువ పై స్లాబ్ వేయించడం జరిగింది. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు వార్డు అభివృద్ధే లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటి పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచుకోవాలి

### డాక్టర్ రహేల తన్వీర్



**నెక్కొండ సెప్టెంబర్ 22( జనం సాక్షి):** నెక్కొండ మండల కేంద్రంలోని మంగళవారం కస్నా తండా గ్రామపంచాయతీ పరిధిలోని మంగలి తండాలో వైద్య శిబిరం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మంగలి తండా, గాజ్య తండ మరియు సూరిపల్లి పరిసర ప్రాంత తండావాసులు కూడా పాల్గొని చికిత్సలు పొందినారు, ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రహేల తన్వీర్, మాట్లాడుతూ ఈ యొక్క వాతావరణ పరిస్థితులలో మురుగునీటి కాలువలు, పాత కొబ్బరి బోండాలు, పాత టైర్లు, పాత కూలర్లలో నీటి నిలువలు ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉండడంవల్ల డెంగ్యూ మలేరియా ఇతర అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు పరిశుభ్రత పాటిస్తూ దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో 93 మంది ప్రజలు చికిత్సలు పొందినారు. మరియు రక్తపూత నమూనా పరీక్షలు చేయడం జరిగింది, మందులు పంపిణీ చేయడం జరిగినది,ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రహేల తన్వీర్ గారు, పిహెచ్ఎన్ అన్నమేరి, ఏఎన్ఎం సరోజ మరియు ఆశలు లక్ష్మి, సునీత, ప్రేమలత, కవిత, స్రవంతి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొండమ్మ దశదినకర్మల్లో దావెరా అనిల్ కుమార్



**దేవరుప్పుల, సెప్టెంబర్ 22 (జనం సాక్షి)** చిలుకూరి నర్సయ్య చంద్రమౌళి తల్లి చిలుకూరి కొండమ్మ ఇటీవల మృతి చెందగా, మంగళవారం నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దావెరా అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, , బీసీ సెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్, ఉప్పుల ఉప్పలయ్య, తోటకూరి రమేష్, నడిదే చల్మారెడ్డి, గోలి కృష్ణారెడ్డి, పల్లపు రవి, తదితరులు పాల్గొన్నారు.

## నేలపై కూలిన పల్లె ప్రకృతి వనం బోర్డు

### పట్టించుకోని అధికారులు



**(పలిమెల సెప్టెంబర్ 22 జనం సాక్షి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పలిమెల మండలం లెంకలగడ్డ గ్రామంలోని "పల్లె ప్రకృతి వనం" నేమ్‌బోర్డు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. గేటుకు సంబంధించిన నేమ్‌బోర్డు విరిగి నేలపై పడి నెలలు గడుస్తున్నా సంబంధిత అధికారులు, పంచాయతీ సిబ్బంది ఏమాత్రం పట్టించుకోవడంలేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి వనం నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షించాల్సిన పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని విస్మరించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రూ. లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు ప్రస్తుతం సరైన పర్యవేక్షణ లేక పిచ్చిమొక్కలతో నిండిపోవడమే కాకుండా, కనీసం స్వాగత బోర్డును కూడా సరిచేయకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని గ్రామస్తులు మండిపడుతున్నారు. 'ఈ బోర్డును ఎవరు సరిచేయాలి? పంచాయతీ అధికారులకు దీనిపై పట్టింపు లేదా?" అని లెంకలగడ్డ గ్రామ ప్రజా బాహుళ్యం ప్రశ్నిస్తోంది. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు స్పందించి, వెంటనే నేలపై పడి ఉన్న నేమ్‌బోర్డును పునరుద్ధరించి, ప్రకృతి వనానికి పూర్వ వైభవం తీసుకురావాలని లెంకలగడ్డ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# రిమ్స్‌లో అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే

## చిన్నారుల మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి



**నెరడిగొండ సెప్టెంబర్22(జనంసాక్షి):** ప్రాణం పోయాల్సిన ఆసుపత్రిలోనే ప్రాణాలు పోతున్నాయంటేఆసుపత్రిలో పర్యవేక్షణ కరువైందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు.సోమవారం రాత్రి ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో చోటుచేసుకున్న అగ్నిప్రమాద ఘటనలో బాధితులను మంగళవారం నాడు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ మంత్రి జోగు రామన్నపరామర్శించారు. ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చికిత్స పొందుతున్న చిన్నారులు,వారి తల్లిదండ్రులను కలిసి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అగ్నిప్రమాదంలో ఇచ్చోడ కి చెందిన శిశువు మృతి చెందడం పట్ల ఎమ్మెల్యే తీవ్ర విచారం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూఆదిలాబాద్ జిల్లా ప్రజలు భరోసాతో రిమ్స్ ఆసుపత్రికి వస్తారని,కానీ ప్రాణం పోయాల్సిన ఆసుపత్రిలోనే ప్రాణాలు పోతున్నాయని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే చిన్నారుల ప్రాణాలు పోయాయని అన్నారు.రిమ్స్ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించలేకపోతున్న ప్రభుత్వం తక్షణమే బాధితులకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.ప్రవేటు ఆసుపత్రిల్లో చికిత్స పొందుతున్న చిన్నారులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్, జోగు రామన్న పరిశీలించారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని దానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు.తక్షణమే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యతారాహిత్యంగా ఉన్న అధికారులు, సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరణించిన చిన్నారులకు ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గాయపడి చికిత్స పొందుతున్న చిన్నారుల పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఆసుపత్రుల్లో భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 24, 25 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 22, (జనంసాక్షి)**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 24, 25 తేదీలలో వన్ టైం స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. దీనికి సంబంధించి కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ నుంచి తమకు అనుమతులు వచ్చాయని పేర్కొన్నారు. కళాశాలలోని వివిధ కోర్సులలో గల ఖాళీ సీట్ల వివరాలను ఈనెల 23వ తేదీన నోటీసు బోర్డుపై ప్రదర్శిస్తామని వివరించారు. స్పాట్ అడ్మిషన్ల కోసం విద్యార్థులు వ్యక్తిగతంగా ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ మెమోలు, ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు గల స్టడీ సర్టిఫికెట్లు, ఇంటర్మీడియట్ టి సి, కులం, ఆదాయం, నివాసం, బ్రిడ్జి కోర్సు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, ఫోటోలు, 425 రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజు విద్యార్థులు తప్పకుండా తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ, బీకాం టాక్సేషన్, బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ బిజెడ్సీ, ఎంపీసీ వంటి రెగ్యులర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. వీటితోపాటు ఏఈ డిపి కోర్సులు బీకాం బి ఎఫ్ ఎస్ ఐ, బీకాం ఈ కామర్స్, బీఎస్సీ ఫిషరీస్, బీఎస్సీ హార్టికల్చర్, బిఏ ఆనర్స్ కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.వివరాలకు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మరియు ఫోన్ నెంబర్ 9959269975 లో సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.

# విద్యార్థుల్లో పఠనాసక్తి, భాషా నైపుణ్యాల పెంపునకు రీడతాన్ దోహద పడుతుంది


## కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్, కె హరిత



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22(జనంసాక్షి ):**జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం, చదవడం ద్వారా అవగాహన, భాషా నైపుణ్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా 45 స్కూల్ కాంప్లెక్స్ లలో విజేతలుగా నిలిచిన ప్రాథమిక స్థాయి విద్యార్థులకు జిల్లాస్థాయి జిల్లాస్థాయి పఠన పోటీలు తెలంగాణ మోడల్ స్కూల్, ఆసిఫాబాద్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హరిత, ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చిన్న వయస్సు నుంచే పుస్తక పఠనాన్ని అలవాటుగా చేసుకోవడం ద్వారా విద్యార్థుల్లో జ్ఞానం, ఆలోచనా శక్తి, సృజనాత్మకత మరియు వ్యక్తీకరణ సామర్థ్యాలు పెరుగుతాయని కలెక్టర్ తెలిపారు. పఠనాన్ని విద్యార్థుల దైనందిన జీవితంలో భాగంగా చేయాలని సూచించారు. జిల్లాలో ప్రాథమిక విద్యా పునాదులను బలోపేతం చేయడంలో దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులు ఆనందంగా చదువుతూ, అర్థం చేసుకుని, తమ ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తీకరించేలా పాఠశాలల్లో పఠన వాతావరణాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోగత నాలుగు సంవత్సరాలుగా ఎఫ్ ఎల్ ఎన్ లక్ష్యాలు నెరవేరుటకు వీలుగా ప్రాథమిక స్థాయి విద్యార్థులలో పఠనాసక్తిని పెంపొందించుటకు జిల్లా విద్యాశాఖ నిర్వహిస్తున్న కెబి రీడతన్ కార్యక్రమాన్ని అభినందించడం జరిగింది. కె బి రీడతాన్ పోటీలలో జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.విజేతలకు జిల్లా కలెక్టర్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరినీ కూడా అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పఠన కార్యకలాపాల్లో పాల్గొనాలని, చదవడం అనేది అలవాటుగా చేసుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల యువరాజు మర్మాట్ ,జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కామ్రే అనిల్ కుమార్, రూమ్ టు రీడ్ ఇండియా ట్రస్ట్ స్టేట్ మేనేజర్ చారి, జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, రూమ్ టు రీడ్ జిల్లా ప్రతినిధి మధు ,స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ మహేశ్వర్, న్యాయ నిర్ణేతలు శ్రీనివాస్, నాగేందర్, రేవతి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# మాజీ మంత్రి నర్సారెడ్డి సేవలు చిరస్మరణీయం

## నిర్మల్‌లో ఘనంగా జయంతి వేడుకలు



**నిర్మల్ టౌన్, సెప్టెంబరు 22: (జనంసాక్షి )** మాజీ పీసీసీ అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పి. నర్సారెడ్డి జయంతిని పురస్కరించుకుని మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. నిర్మల్ బస్టాండ్ ఎదుట ఉన్న నర్సారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల హరీష్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దశరథ రాజేశ్వర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, కొట్ల బీపీఎసీఎస్ చైర్మన్ అయిరెడ్డి, మాజీ పీసీసీ సభ్యుడు రామలింగం, మాజీ డీసీసీ సంయుక్త కార్యదర్శి అప్పల మహేష్, సారంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాధవరావు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎంబడి రాకేష్ తదితరులు పాల్గొన్నారు .కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగమల్లు, బేరం రాకేష్, కొండాపర్తి ప్రశాంత్, రాస శంకర్, ఆరే రమేష్, డీసీసీ అధికార ప్రతినిధి ముదువు సత్యనారాయణ, ఎస్సీ సెల్ కార్యదర్శి కొంతం గణేష్ పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుడికి ప్రమాదం



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 22(జనంసాక్షి):** క్యాతనపల్లి మున్సిపాలిటీలో 61 ఏళ్ల కాంట్రాక్ట్ కార్మికుడు ఎముర్ల ఎల్లయ్య టవర్ వాగన్‌పై నుంచి పడి తలకు తీవ్ర గాయమైంది. వెంటనే మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై అధికారులు సకాలంలో స్పందించలేదని కుటుంబ సభ్యులు ఆరోపించారు.విషయం తెలుసుకున్న చైర్‌పర్సన్ దంపతులు ఆస్పత్రికి చేరుకుని ఎల్లయ్యను పరామర్శించారు. న్యూరాలజిస్టుతో మాట్లాడి ఎం.ఆర్.ఐ, సీటీ స్కాన్ చేయించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతి కాంట్రాక్ట్ కార్మికుడికి ఇన్సూరెన్స్ కల్పించాలని, వయసు పైబడిన వారికి సామర్థ్యానికి తగ్గ పనులు అప్పగించాలని అధికారులను చైర్‌పర్సన్ ఆదేశించారు.

# కుంటాలలో 'స్వచ్ఛతా హీ సేవా' అవగాహన సదస్సు



**కుంటాల, సెప్టెంబర్ 22(జనం సాక్షి ):** మండల కేంద్రంలోని అగ్రోస్ రైతు సేవా కేంద్రం వద్ద మంగళవారం 'స్వచ్ఛతా హీ సేవా 2026' కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ రహిత సమాజంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ జక్కుల గజేందర్, పంచాయతీ కార్యదర్శి రాజ బాపు హాజరై మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని పూర్తిగా మానేయాలని, వాటి స్థానంలో బట్టల సంచులను (జూట్ బ్యాగులు) మాత్రమే ఉపయోగించాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానికులకు, వినియోగదారులకు బట్టల సంచులను పంపిణీ చేశారు.

# చెట్లును నాటుదాం - పర్యావరణాన్ని కాపాడుదాం

## ముధోల్ ఐసిఐసిఐ బ్యాంక్ మేనేజర్ సంతోష్



**ముధోల్, సెప్టెంబర్ 22(జనం సాక్షి)** పర్యావరణ పరిరక్షణలో భాగంగా మా శ్రీ అక్షరా పాఠశాల ఆవరణంలో సోమవారం ఘనంగా ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.'ఏక్ పెడ్ మా కే నామ్' (అమ్మ పేరుతో ఒక చెట్టు) అనే నినాదంతో ప్రతి విద్యార్థి ఒక మొక్కను తీసుకువచ్చి పాఠశాల ఆవరణంలో నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ ఐసిఐసి బ్యాంకు మేనేజర్ సంతోష్ హాజరై విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ఒక చెట్టును నాటి సంరక్షించాలని, మొక్కల వల్ల కలిగే ప్రయోజనాలు, పర్యావరణ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.పాఠశాల డైరెక్టర్ సుభాష్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ఒక్కొక్క మొక్క నాటితే భవిష్యత్తులో స్వచ్ఛమైన గాలిని పీల్చుకోవచ్చని, విద్యార్థుల్లో చిన్ననాటి నుండే పర్యావరణ స్పృహ పెంచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాయికుమార్, అకాడమిక్ ఇన్‌ఛార్జ్ మధు షిండే, ఉపాధ్యాయులు మహేందర్, సంతోష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ అగ్నిప్రమాదంపై సమగ్ర విచారణ

## రిమ్స్‌ను 950 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా అభివృద్ధి చేస్తాం: మంత్రి దామోదర రాజనర్సింహ



**గుడిహత్నూర్, సెప్టెంబర్ 22( జనం సాక్షి):** ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలోని ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగంలో సోమవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాద ఘటనపై సమగ్ర విచారణ చేపట్టనున్నట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. మంగళవారం రిమ్స్‌ను సందర్శించిన మంత్రి అగ్నిప్రమాదం జరిగిన వార్డును పరిశీలించి, ప్రమాద సమయంలో చేపట్టిన సహాయక చర్యలు, చిన్నారుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రిమ్స్ డైరెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, రిమ్స్ వైద్యులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సోమవారం రాత్రి సుమారు 11.40 గంటలకు నవజాత శిశు వార్డులో అగ్నిప్రమాదం సంభవించిందని తెలిపారు. ప్రాథమిక విచారణలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఏసీ యూనిట్‌లో మంటలు చెలరేగి, ప్లాస్టిక్ భాగాలు కాలిపోవడంతో దట్టమైన పొగ వ్యాపించినట్లు గుర్తించారని చెప్పారు. అయితే ప్రమాదానికి ఖచ్చితమైన కారణాలు, భద్రతా ప్రమాణాల అమలులో లోపాలు ఉన్నాయా అనే అంశాలపై సమగ్ర విచారణ అనంతరం స్పష్టత వస్తుందని పేర్కొన్నారు.ప్రమాదం జరిగిన వెంటనే రిమ్స్ సిబ్బంది, జిల్లా యంత్రాంగం, అగ్నిమాపక, పోలీసు శాఖలు సమన్వయంతో స్పందించి నవజాత శిశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించారని మంత్రి తెలిపారు. ఈ ఘటనలో ముగ్గురు నవజాత శిశువులు మృతి చెందడం బాధాకరమన్నారు. ప్రభావిత చిన్నారులకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.మూడు కీలక సేఫ్టీ ఆడిట్‌లుఅగ్నిప్రమాద ఘటనపై నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రమాదానికి దారితీసిన కారణాలు, భద్రతా లోపాలు, నిర్వహణలో లోపాలను కమిటీ పరిశీలిస్తుందని చెప్పారు. రిమ్స్‌లో ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆడిట్, ఫైర్ సేఫ్టీ ఆడిట్, సివిల్ స్ట్రక్చర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించినట్లు వెల్లడించారు.నిపుణుల కమిటీ నివేదిక, సేఫ్టీ ఆడిట్‌ల ఆధారంగా అవసరమైన మరమ్మతులు, అదనపు మౌలిక వసతులు, పునరుద్ధరణ పనులు, కొత్త భవనాల నిర్మాణం, అదనపు సిబ్బంది నియామకం తదితర అంశాలపై అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పిస్తామని తెలిపారు. నిర్వహణ, మానిటరింగ్, భద్రతా ప్రమాణాల అమలులో నిర్లక్ష్యం లేదా బాధ్యతారాహిత్యం బయటపడితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.950 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా రిమ్స్ప్రస్తుతం రిమ్స్‌లో సుమారు 800 పడకలు ఉన్నాయని మంత్రి తెలిపారు. అదనంగా 150 పడకల మదర్ అండ్ చైల్డ్ హెల్త్ భవనం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. దీంతో రిమ్స్‌ను సుమారు 950 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.థలసేమియా, సికిల్‌సెల్ అనీమియా, హిమోఫీలియా వంటి వ్యాధులకు మెరుగైన వైద్యం అందించేందుకు హెమటాలజీ విభాగం, రోడ్డు ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవల కోసం ఎమర్జెన్సీ విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పీజీ విద్యార్థుల సంఖ్యతో పాటు ఓపీ, ఐపీ సేవలను పెంచడంతోపాటు పీడియాట్రిక్స్, గైనకాలజీ, రేడియాలజీ తదితర విభాగాల్లో పీజీ సీట్ల పెంపునకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పేర్కొన్నారు.రిమ్స్‌లో మౌలిక వసతులను బలోపేతం చేయడం, అవసరమైన మానవ వనరులను సమకూర్చడం, రోగులకు నాణ్యమైన వైద్యం అందించడం, ఆస్పత్రి భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తూ, డీఎంఏ వాణి, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీవో మంద మకరంద్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఎంహెచ్‌వో సాధన, వైద్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మోడల్ కాలేజ్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి కారణాలేమిటి

## పర్యవేక్షణ లోపమా?




**ఖానాపురం సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** ఖానాపురం, మండలంలోని బుధరావుపేట మోడల్ స్కూల్స్ లో నర్సంపేట పట్టణానికి చెందిన ఓ బాలిక బుధరావుపేట మోడల్ స్కూల్లో బైపీసీ ప్రథమ సంవత్సరం చదువుతూ అదే హాస్టల్ లో ఉంటూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా మంగళవారం నర్సంపేట లోని ఆసుపత్రిలో ప్రస్తుతం వైద్య సేవలు అందుతున్నాయి. తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయంలో, కొద్ది రోజుల క్రితం హాస్టల్లో కొందరు తోటి విద్యార్థినులతో ఆమెకు వాగ్వాదం జరిగింది. నాటి నుంచి మిగతా విద్యా ర్థినులు ఆమెతో దూరంగా అంటీముట్టనట్లుగా ఉంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం సదరు విద్యార్థినికి ఆరోగ్యం బాగా లేకపోవడంతో కుటుంబసభ్యులు వచ్చి నర్సంపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించి మందులు ఇప్పించి సాయంత్రం తిరిగి హాస్టల్లో చేర్పించి వెళ్లిపోయారు. అయితే తోటి విద్యార్థినులు దూరంగా ఉంటుండడంతో తట్టుకోలేక రాత్రి 11.30 గంటల సమయంలో తాను తెచ్చుకున్న ట్యాబెట్లు మొత్తం ఒకేసారి మింగింది. వెంటనే గమనించిన తోటి విద్యార్థినులు ప్రిన్సిపాలు సమాచారం అందించ డంతో హుటాహుటిన అర్ధరాత్రి నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కళాశాలలో విద్యార్థిని టాబ్లెట్స్ మింగి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఘటన జరగడంతో. తోటి విద్యార్థుల ఎగతాళి నేపథ్యంలో మానసికంగా కలత చెందడంతో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. విషయాన్ని జిల్లా స్థాయి అధికారులు విచారణ అనంతరం ధృవీకరించాల్సి ఉంది. కాగా పదుల సంఖ్యలో టాబ్లెట్స్ విద్యార్థుల దగ్గర ఉండటం, వార్డెన్ పర్యవేక్షణ కొరవడటం పట్ల స్థానికంగా చర్చ జరుగుతోంది. హాస్టల్లో పర్యవేక్షణ కొరవడం వల్లనే ఇలాంటి సంఘటనలు పునరా ఉత్తమవుతున్నాయని గురుకులంలో సరియైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యయత్నానికి పాల్పడిందని పలువురు అభిప్రాయపడుతున్నారు జిల్లా అధికారులు వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు చేపట్టి విద్యార్థుల అకాడమిక్ విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల సమస్యలు పరిష్కరించాలి



**స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 22 (జనం సాక్షి) :** కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాల సమస్యలు పరిష్కరించాలని మండల అధ్యక్షులు గంటే ఉపేందర్ యాదవ్ అన్నారు. చిల్పూర్ మండలం లోని రాజవరం గ్రామం లోని కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయం ను బిజెపి చిల్పూర్ మండ ల అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యం లో వివిధ సమస్యల గురించి స్కూల్ ప్రిన్సిపాల్ తో మాట్లాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు తోకల సంపత్ రెడ్డి,జిల్లా మీడియా కన్వీనర్ కాదుగాయ రమేష్,బాల్నే శ్రీనివాస్ గౌడ్,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యద ర్శి ఊరడి రాజు ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి వెలిశాల శ్రీనివాస్, ముక్కెర శ్రవణ్ యాదవ్,ఎస్సి మోర్చా మండల అధ్యక్షుడు కందు కూరు రజినీకార్ కట్ల అనిల్ కుమార్, సుదర్శన్ ముదిరాజ్,ఉడుత రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అపరాలు, నూనెగింజల సాగుపై అవగాహన



**రెబ్బెన,సెప్టెంబర్22 (జనం సాక్షి):** అపరాలు, నూనెగింజల పంటల్లో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు శాస్త్రీయ, ఆధునిక పద్ధతులను పాటించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. ఏటీఎంఏ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నాణ్యమైన విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి, సరైన సమయంలో విత్తడం, నేల పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం తదితర అంశాలను వివరించారు.వ్యవసాయ అధికారి దిలీప్‌కుమార్ మాట్లాడుతూ నేల స్వభావానికి అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. అవసరమైన సమయంలోనే నీటిని అందించి వృథాను అరికట్టాలని, కలుపు మొక్కలను తొలిదశలోనే నివారించాలని తెలిపారు. చీడపీడలను ప్రారంభంలోనే గుర్తించి, అధికారుల సూచనల మేరకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు.అపరాలు, నూనెగింజల సాగుతో అదనపు ఆదాయంతో పాటు నేల సారం మెరుగుపడుతుందని వివరించారు. రైతులు వ్యవసాయ శాఖ అందిస్తున్న సాంకేతిక సలహాలు, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏటీఎంఏ అధికారి సంజీవ్, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంజనీపుత్ర గణేష్ మండలి విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న కలెక్టర్



**మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 22, జనం సాక్షి::** మంచిర్యాల జిల్లా కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. పట్టణంలోని అంజనీపుత్ర గణేష్ మండలిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సందర్శించారు. విఘ్నేశ్వరుడిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండపానికి చేరుకున్న కలెక్టర్ కుమార్ దీపక్‌కు నిర్వాహకులు, వేద పండితులు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి పట్టువస్త్రాలు, ఫలాలు సమర్పించిన కలెక్టర్, దేశప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు కలెక్టర్‌కు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి, వేదాశీర్వచనం అందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో, ఆధ్యాత్మిక శోభతో జరుపుకోవాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాలకు సంబంధించి అధికారులు, మండలి నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ననిపుత్ర మండప నిర్వాహకులు గుర్రాల శ్రీధర్ తోపాటు, స్థానిక నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రపంచ వైద్య విధానానికి నాంది మన ఆయుర్వేదం




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22(జనంసాక్షి):** ప్రపంచ వైద్య విధానానికి నాంది మన ఆయుర్వేదమేనని ప్రభుత్వం ఆయుర్వేద వైద్యులు డా. యు.వెంకటేష్ అన్నారు. 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయుర్వేదమే సంపూర్ణ ఆరోగ్యం అనే నినాదంతో జిల్లాలోని అడ లోని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి ఆధ్వర్యంలో 3 రోజుల ఉచిత వైద్య శిబిరాలలో 2వ రోజు డా. శిల్పా మోహన్ తో కలిసి హాజరై వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఈ నెల 21, 22, 23 తేదీలలో ప్రజలకు వివిధ ఆయుష్ వైద్య సేవలను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాదవ్ అరవింద్ నాయక్, పాఠశాల సిబ్బంది, ఆయుష్ ఇన్‌స్పెక్టర్లు, ఆయుష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుంటాలలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**కుంటాల, సెప్టెంబర్ 22(జనం సాక్షి ):**నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలో మంగళవారం లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు.స్థానిక మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి సహకారంతో కుంటాల గ్రామానికి చెందిన ఎగ్గామ్ గజ్జుబాయికి రూ.24,000, మరియు సిర్ల పెద్ద గొల్ల లక్ష్మికి రూ.20,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక మాజీ సర్పంచ్ దొనికెనా సమత వెంకటేష్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఊరటనిస్తుందని, ఈ సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఉపసర్పంచ్ తాటి మహేష్, వార్డు సభ్యుడు రాకేష్, శ్రీరాంపూర్ సంతోష్, మాజీ వార్డు మెంబర్లు బోగా లక్ష్మణ్, రమేష్, అంగూరు తులసిరామ్, పిట్ల గజ్జరాం తదితరులు పాల్గొన్నారు.

## చలో ఖమ్మం పోస్టర్ విడుదల




**నెన్నెల, సెప్టెంబర్ 21 (జనం సాక్షి )**నెన్నెల, మండల కేంద్రంలో ఏఐకేఎంఎస్ జాతీయ నాలుగో మహాసభల పోస్టర్లను సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం తిరుపతి ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో ఖమ్మంలోని కామ్రేడ్ రాయల, సుభాష్ చంద్రబోస్, రవన్న గ్రౌండ్‌లో ఏఐకేఎంఎస్ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకటరామయ్య ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు.మహాసభలను విజయవంతం చేసేందుకు రైతులు, వ్యవసాయ కూలీలు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు సమ్మయ్య, శ్రీనివాస్, శంకర్, రవి, మల్లయ్య, మొండి, కృష్ణ, రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కేరమేరి లో ఘనంగా మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్రావు జన్మదిన వేడుకలు



**కెరమెరి, సెప్టెంబర్ 22(జనంసాక్షి)**కెరమెరి మండలం కేంద్రంలోనీ ప్రజా కార్య లయంలో అభిమానులు, పార్టీ నాయకులు కార్య కర్తలు కలిసి విశ్వ ప్రసాద్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వప్రసాద్ రావు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ప్రజా సేవలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునీర్ అహ్మద్,మాజీ మండల అధ్యక్షుడు కుసుమ్ రావు ,సర్పంచులు నానేశ్వర్ సీతారాం ఆనందరావు. మాజీ సర్పంచులు ఆత్రం లొంబారావు, పెందూర్ జల్పథ్రావు,సుందర్సింగ్, ఉత్తం నాయక్, నాయకులు ఖుత్బుద్దీన్బా,బాబునాయక్, శ్యాంరావు,రమేష్, ఫయాజ్, తిరుపతి ముకుందరావు, ముజ్జు, ముండే డాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలు నిర్వహించాలి

### పట్టణ ఎస్సై శ్రీధర్



**రామకృష్ణాపూర్,సెప్టెంబర్22(జనంసాక్షి):**సెప్టెంబర్ ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం వేడుకలు నిర్వహించుకోవాలని పట్టణ ఎస్సై శ్రీధర్ కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో గణేష్ మండపాల నిర్వహకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జన వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ వేడుకల్లో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక నిమజ్జనానికి ముల్కల్ల, గూడెం గోదావరి నది వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం రాజీవ్ చౌక్ వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శోభయాత్రకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మండపాల నిర్వహకులు పాల్గొన్నారు.


## జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు


### డిసిపి ఎగ్గడి భాస్కర్



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 22(జనంసాక్షి,):**మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామపంచాయతీ గ్రామస్తులకు జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకునే విధంగా నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ ప్రత్యేక ప్రణాళికను రూపొందించారు. ఈ మేరకు గాంధారీ మైసమ్మ ఆలయ జాతీయ రహదారిపై మంగళవారం అధికారులతో అయన సమావేశమయ్యారు. బొక్కలగుట్ట గ్రామం నుండి జాతీయ రహదారికి వెళ్లే వాహనదారులకు నిత్యం ఇబ్బందులు అవడంతో పాటు ప్రమాదాల బారిన పడే అవకాశం ఎక్కువ ఉన్నందున రహదారిని ఆనుకోని ఉన్నటువంటి సర్వీస్ రోడ్డును వెడల్పు చేసి వేగ నియంత్రికలను ఏర్పాటు చేయాలని డిసిపి సంబంధిత అధికారులను కోరారు. అలాగే గ్రామం నుండి హైవే రోడ్డుకు చేరడానికి అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ ఏర్పాటు చేసే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. దీంతోపాటు గ్రామస్తుల కోరిక మేరకు బస్టాండ్ ఏర్పాటు చేయడానికి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని తెలిపారు. గ్రామస్థుల ఇబ్బందులకు పరిష్కారం చూపుతున్న డిసిపి బాస్కర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అయన వెంట మందమర్రి సిఐ రమేష్, ఎస్సై శ్రీధర్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపిపి బోలిశెట్టి కనకయ్య ఉన్నారు.

## గెజిటెడ్ హెడ్మాస్టర్ల అసోసియేషన్ నూతన కమిటి ఎన్నిక





**పాలకుర్తి,సెప్టెంబరు 22(జనంసాక్షి )**మంగళవారంమండల కేంద్రంలో ని అ। అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కమిటినిఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా కందికట్ల వెంకటేశం, (దర్దెపలి ) ప్రధాన కార్యదర్శిగా ఎన్. దేవేందర్, (విస్నూరు) అదే విధంగా జిల్లా కమిటి సభ్యులుగా పి. రమేష్, కే. అనిత, ఎన్నికయ్యారని ఎన్నికల అధికారిగా వ్యవహరించిన నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై తమ వం తుగా బాధ్యత కృషి చేస్తామన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలుకి ఘన సన్మానం



**రెబ్బెన,సెప్టెంబర్22(జనం సాక్షి):**విద్యారంగంలో విశేష సేవలందించి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన రెబ్బెన ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అడ్లూరి లావణ్యకు ఘన సన్మానం లభించింది. అంతర్జాతీయ విద్యా పరిశీలన పర్యటనలో భాగంగా సింగపూర్ పర్యటనను పూర్తి చేసుకుని పాఠశాలకు వచ్చిన సందర్భంగా పీఆర్‌టీయూ–టీఎస్ రెబ్బెన మండల శాఖ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సత్కరించారు.కార్యక్రమానికి పీఆర్‌టీయూ–టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆడే ప్రకాష్, ప్రధాన కార్యదర్శి సునర్కర్ అనిల్ ముఖ్య అతిథులుగా హాజరై లావణ్యను అభినందించారు. మండల విద్యాధికారి ఎం.వెంకటేశ్వర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై.మహేశ్వర్‌రావు, వి.విజయరాణి పాల్గొన్నారు. పీఆర్‌టీయూ–టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రవిచంద్రారెడ్డి, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

## అధ్వనంగా మారిన రోడ్లు



**పెంచికల్ పేట్ సెప్టెంబర్ 22,(జనంసాక్షి )**సారు మా రోడ్లను బాగుచేయండి.బడికి వెళ్లాలంటే నరకం.కొండపల్లి, లోడపల్లి నుండి ప్రతిరోజు పెంచికల్ పేట్ పాఠశాలకు సుమారుగా 80, మంది విద్యార్థులు వస్తూంటారు, సమయానికి బస్సులు రాకపోవడంతో, ఆటోలల్లో రావాల్సి వస్తుందని, ఎంత త్వరగా ఇంటినుండి బయలుదేరినా పాఠశాలకు చేరేలోగా, క్లాసులు మిస్సవుతున్నాయని, రోడ్డు పూర్తిగా చెడిపోయి, గుంతలుగా మారడంతో, ఆలస్యం అవుతుందని, స్థానిక అధికాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకోనిపోయి, రోడ్డును మరమ్మత్తులు చేసేలా చూడాలని, రోడ్డుపైన కూర్చొని విద్యార్థులు నిరసన తెలిపారు . అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగించే విదంగా, సంబంధిత అధికారులు చూడాలని కోరారు.

## జిల్లా స్థాయి డ్రాయింగ్ పోటీల్లో గుండంపల్లి విద్యార్థినికి ద్వితీయ స్థానం




**దిలావర్‌పూర్, సెప్టెంబర్ 22 (జనం సాక్షి):** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న యువ టూరిజం క్లబ్ పోటీలలో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ రెసిడెన్షియల్ పాఠశాలలో సోమవారం జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో దిలావర్‌పూర్ మండలం గుండంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని మనోజ్ఞ డ్రాయింగ్ విభాగంలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి ప్రతిభ కనబరిచింది.మనోజ్ఞ ముందుగా పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం, అనంతరం మండల స్థాయిలో కూడా ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత పొందింది. జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం పాఠశాలకు గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు సిలారి మధుసూదన్ తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థిని మనోజ్ఞను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. విద్యార్థినికి చిత్రలేఖనంలో శిక్షణ అందించి జిల్లా స్థాయి విజయానికి తోడ్పడిన ఆర్ట్ టీచర్ సాయినాథ్‌ను కూడా ప్రత్యేకంగా అభినందించారు.

# బహుజన రాజ్యాధికారానికి సామాజిక విప్లవమే ధ్యేయంగా పోరాడుదాం



**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 22 (జనం సాక్షి):** దేశానికి స్వరాజ్యం వచ్చి 79 సంవత్సరాలు గడిచినప్పటికీ బహుజనుల బతుకులు బాగుపడలేదని, అగ్రకుల ఆధిపత్య పాలకవర్గాలను కూల్చడానికి సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని, బహుజన ప్రజాస్వామిక విప్లవమే బహుజనులకు రాజ్యాధికారాన్ని కల్పించగలదని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా బాధ్యులు తోట బిక్షపతి అన్నారు. మంగళవారం బాలసముద్రంలో సిపిఐ కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి హనుమకొండ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని సదానందం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, బీసీ హక్కుల సాధన సమితి బాధ్యులు తోట బిక్షపతి హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఏర్పడి 70 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ రాజ్యాంగ ఫలాలు అగ్రకులాలే అందుకున్నాయని, బహుజనులకు రాజ్యాంగ పలాలు అందని ద్రాక్ష చేశారనితెలిపారు. అరకొర రిజర్వేషన్లు సంక్షేమ పథకాలు బహుజన పేదలకు వెనుకబడిన వర్గాలకు ఇస్తూ దేశ సంపదను భూమిని పరిపాలన పగ్గాలను ఎగువ కులాల అధిపత్యంలో బందీ కావడాన్ని చేదించడానికి క్రియాశీలమైన ప్రజాస్వామిక పోరాటాలకు బహుజనులు సిద్ధం కావాలని, దానికి బీసీ హక్కుల సాధన సమితి వేదిక కావాలని తెలిపారు. జన గణనలో కుల గణన చేసి జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలని, చట్టసభలలో స్థానిక సంస్థలలో బీసీ జనాభా ఆధారంగా సీట్ల కేటాయింపు ఉండాలని డిమాండ్ చేశారు. విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో 56% రిజర్వేషన్లు కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం ఇస్తామని, ఆచరణలో 27% మాత్రమే ఇవ్వడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి వెనుకబడిన బహుజన కుటుంబానికి ఒక ఎకరం భూమి ఇవ్వాలని, సెంటు గుంట భూమిలేని బహుజనులకు ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ హక్కుల సాధన సమితి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ సంఘాన్ని నిర్మాణం చేసుకొనుటకు సభ్యత్వము నిర్వహించి మండల, జిల్లా మహాసభలు చేసుకొని నవంబర్ ఆఖరిలో రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర మహాసభకు సన్నద్ధం కావాలని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, బీసీ హక్కుల సాధన సమితి సభ్యులు నాంపల్లి లక్ష్మయ్య, గోపరాజు కుమారస్వామి, కంచెర్ల కుమారస్వామి, అలకుంట యాకయ్య, పొనుగోటి రాముగోపాల్ చారి, పూజారి అమృతయ్య, బైరి భాస్కర్ ఏం.చంద్రశేఖర్, తాటికంటి మమత, గుంటీ రజిత, జెట్టి కృష్ణ, పెనుకుల మధు, తురుక శోభన్, కొత్తపల్లి శ్రీకాంత్, గాండ్ల కవిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలి

### ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్



**సెప్టెంబర్22: (జనం సాక్షి)-గోవిందరావుపేట**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతి తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని మల్లగడ్డ, పసర ఎస్టీ కాలనీలలో సుమారు 20 మంది విద్యార్థులకు ఒక్కరే ఉపాధ్యాయుడు ఉండటం వల్ల విద్యార్థుల చదువుపై స్పష్టమైన ప్రభావం పడే పరిస్థితి ఉందని పేర్కొన్నారు.ప్రతి తరగతికి ప్రత్యేక తరగతి గది ఏర్పాటు చేయాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులతో ఆంగ్లంలో మాట్లాడాలని, తద్వారా విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలు పెంపొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.అలాగే పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు నిర్మించాలని, వాటిని నిరంతరం పరిశుభ్రంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలతో పాటు తగినంత మంది ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులను ప్రభుత్వం గుర్తించి అధ్యయనం చేసి పరిష్కరించాలని సూచించారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సంబంధిత విద్యాశాఖ అధికారులు పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఉపాధ్యాయుల నియామకం, తరగతి గదుల ఏర్పాటు, మరుగుదొడ్ల నిర్మాణంపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జాగటి రవితేజ, జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి,జిల్లా ఉపాధ్యక్షులు కోగిల బాలు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకే డబుల్ బెడ్ రూం ఇళ్లు కెటాయించాలి

### పాలకుర్తి, స్టేషనఘన్పూర్ రోడ్డుపై గ్రామస్తుల రాస్తారోకో



**పాలకుర్తి, సెప్టెంబరు 22(జనంసాక్షి)** డబుల్ బెడ్ రూం ఇళ్లను అర్హులైన నిరుపేదలకు కేటాయిం చాలని డిమాండ్ చేస్తూ, మంగళవారం మండలం లోని గూడూరులో స్థానికులు పాలకుర్తి, స్టేషన్ఘ న్పూర్ ప్రధాన రహదారిపై రెండు గంటల పాటు రాస్తారోకో చేపట్టారు. దీంతో వాహనాలు ఎక్కడికక్కడికి స్తంభించిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గూడూరులో మొత్తం 70 డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించారు. గతంలో గ్రామానికి చెందిన నిరుపేదలు అందులో చొరబడి ఉన్నారు. ఈ నెల 5న జనగామలో కలెక్టరేట్ లో డబుల్ బెడ్ రూం ఇళ్లను డ్రా పద్ధతిన తీసినప్పటికి పారదర్శకంగా జరుగలేదు. అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లలో నిజమైన అర్హులకు తీవ్ర అన్యాయం జరిగింది. దీంతో గ్రామంలోని అర్హులైన నిరు పేదలు రోడెక్కాల్సిన అవసరం వచ్చిందని అవేదన వ్యక్తం చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న సీఐ భరత్ సుమన్. ఎస్సై పవన్ కుమార్ ఆందోళన కారులను చెదరగొట్టే ప్రయత్నం చేసినప్పటికి భీష్మించుకుని కూర్చున్నారు. ఈ విషయాన్ని తహసీల్దార్ దృష్టికి తీసేకెళ్తామని హామీ ఇవ్వడంతో రాస్తారో కోను విరమించారు. ఈ రాస్తారోకోలో అర్హులైన నిరుపేదలు పనికర కళమ్మ, చెరిపల్లి అమీన, బెల్లి రేణుక, మంద రజిత, సింగపురం ఎలేంద్ర, లొంక సమ్మక్కలు మాట్లాడుతూ అర్హులైన వారిని ఎంపిక చేయకుండా అనర్హులను ఎంపిక చేయ డంతో మాకు అన్యాయం జరిగిందని వాపోయారు.

## స్మశాన వాటికలో బోర్ మోటర్ ప్రారంభం

### కోనాపురం మాజీ ఎంపిటిసి గుండాల మహేందర్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 22 ( జనం సాక్షి ):** స్మశాన వాటికలో బోర్ మోటర్ ను ప్రారంభించినట్లు కోనాపురం గ్రామ మాజీ ఎంపిటిసి గుండాల మహేందర్ తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి మండలంలోని అక్కల్ చెడ గ్రామంలోని స్మశాన వాటికలో బోర్ ను వేయించినట్లు తెలిపారు. స్మశాన వాటిక వరకు విద్యుత్ సరఫరా లేకపోవడం మూలంగా బోరు మోటర్ ను ఏర్పాటు చేయలేకపోయామని గత కొద్ది రోజుల క్రితం స్మశాన వాటిక వరకు విద్యుత్ సరఫరా జరగడంతో మంగళవారం నూతన బోరు మోటర్ ను ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు తెలిపారు. ఈ బోరు మోటర్ ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్, మంగ సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పట్టణ అధికార ప్రతినిధిగా పోశాల కృష్ణమూర్తి

### కృష్ణమూర్తిని కండువాతో సన్మానించిన ఎమ్మెల్యే కడియం



**స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 22 (జనం సాక్షి)** :స్టేషన్ ఘన్పూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధి లోని శివునిపెల్లికి చెందిన పోశాల కృష్ణమూర్తిని ఎన్నుకోవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంబాటి కిషన్ రాజ్ ప్రకటించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారంనూతనంగా ఎన్నికైన కృష్ణమూర్తిని కండువా కప్పి సన్మానించా రు. ఈ సందర్భంగా పోశాల కృష్ణమూర్తి మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా పని చేస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాన న్నారు. తనపై నమ్మకంతో తనకి పదవి కల్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, ఎంపీ డాక్టర్ కడియం కావ్యకి, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ కు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అంబాటి కిషన్ రాజుకు, మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డికి, స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కు, కౌన్సిలర్లకు, కో ఆప్షన్ సభ్యులకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ ఏడిఏ శ్రీపాల్



**మహదేవపూర్ :సెప్టెంబర్ 22 (జనంసాక్షి ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామం లోని డీసీఎంఎస్ అన్నారం 2 ఎరువుల దుకాణాని ఏ డి ఏ శ్రీ పాల్ వ్యవసాయ అధికారిని శ్రీజ తనిఖీ నిర్వహించారు. షాపుకు సంబంధించిన లైసెన్స్ తో పాటు ఫెర్టిలైజర్ స్టాక్ రిజిస్ట్రార్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీ లో భాగంగా లైసెన్సు కు సంబంధించి ఫెర్టిలైజర్ ఎరువుల స్టాక్ ను అమెండ్మెంట్ చేసుకోనందున డీసీఎంఎస్ అన్నారం టు షాప్ కు స్టాఫ్ సేల్ ఇవ్వడం జరిగింది. షాపుకు సంబంధించి క్రయవిక్రయాలు జరుపకూడదని నిరవధికంగా నిలిపివేయాలని ఏ డి ఏ అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారి రాంబాబు. ధర్మేందర్. రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఫజల్,కు ఘన సన్మానం



**జైనూర్, సెప్టెంబర్ 22(జనం సాక్షి).** లంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (ుజీూ) కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన షేక్ ఫజల్‌ను ఘనంగా సన్మానించారు. మంగళవారం జైనూర్ మండల కేంద్రంలోని ఉస్మాన్ కేరళ గ్రామర్ పాఠశాలలో సీనియర్ పాత్రికేయులు షేక్ జమీల్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ సజ్జద్, ఏఈఓ ఖాఖిల్, పాత్రికేయ మిత్రుడు సయ్యద్ సబీర్ తదితరులు షేక్ ఫజల్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, పాత్రికేయుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు, స్థానికులు పాల్గొన్నారు.

## మహేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలకు పోటెత్తిన జనం



**నిర్మల్ టౌన్, సెప్టెంబరు 22: (జనంసాక్షి )** బీజేపీ శాసనసభా పక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం నిర్మల్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో మరింతగా ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.భారీగా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తరలిరావడంతో నిర్మల్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

# మా భూములు మాకే కావాలి



నెన్నెల, సెప్టెంబర్ 22 (జనంసాక్షి):తాము దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములను తమకే చెందేలా చూడాలని కోరుతూ నెన్నెల మండలం చిత్తపూర్ గ్రామస్తులు మంగళవారం ఆందోళన చేపట్టారు. గ్రామంలో భూస్వామి ఎన్ని రాజిరెడ్డికి చెందిన భూములను తాము సుమారు 50 ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు.కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆ భూములపై కన్నేసి, తాము సాగు చేస్తున్న భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. తమ పంటలను నాశనం చేసేందుకు గుండాలను పంపుతున్నారని నెన్నెల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.భూములకు సంబంధించిన పత్రాలు లేకపోయినా డబ్బు బలంతో తమపై ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము సాగులో ఉన్న భూములను న్యాయమైన ధరకు కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, మధ్యవర్తులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు.

# జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు కాళేశ్వరం



సెప్టెంబర్ 22, ( జనం సాక్షి ).జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం జడ్.పి. హెచ్.ఎస్ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకువస్తున్నారు. ఇటీవల నిర్వహించిన ఎస్ జి ఎఫ్ మండల స్థాయి అండర్ 14 ,అండర్ 17 వాలీబాల్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించారు. అలాగే కబడ్డీ , ఖో ఖో, వాలీబాల్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పదిమంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల ప్రతిభను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొనికల రాజేందర్ అభినందించారు. విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇస్తూ వారి ప్రతిభను వెలికితీస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు జంగంపల్లి సమ్మయ్య ను ఉపాధ్యాయులు అభినందించారు. జిల్లా స్థాయిలో కూడా విద్యార్థులు ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రధాన ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

# ల్యాప్‌టాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన ల్యాప్‌టాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోరారు. భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సువిద్య డిగ్రీ కళాశాలలో బీఎస్సీ (ఎంపీసీఎస్) చదువుతున్న బుర్ర రిచితకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మంజూరైన ల్యాప్‌టాప్‌ను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ల్యాప్‌టాప్‌ను విద్యాభ్యాసానికి సద్వినియోగం చేసుకుని చదువులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవరెడ్డి,

నెక్కొండ సెప్టెంబర్ 22, (జనం సాక్షి):నెక్కొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం లో నెక్కొండ మండలం, చెన్నరావుపేట మండలాల లబ్ధిదారులకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్దులు దొంతి మాధవరెడ్డి, చేతులమీదుగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ పంపిణీ చేశారు,ఎమ్మెల్యే మాట్లాడు తు ప్రజా ప్రభుత్వం లో సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందచేయడమే మా బాధ్యత నిరుపేద కుటుంబాలను ఆదుకునే ప్రభుత్వం అని అన్నారు,ఈ సందర్భంగా బిచెన్నారావుపేట మండలానికి 56 చెక్కులు, నెక్కొండ మండలానికి 34 చెక్కులుబి కలిపి మొత్తం బి90 మంది లబ్ధిదారులకు సుమారు రూ.91 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ నర్సంపేట మార్కెట్ చైర్మన్స్ రావుల హరీష్ రెడ్డి, పాలయి శ్రీనివాస్, నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఉపసర్పంచ్ సింగం శ్రావణి, ప్రశాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ సొసైటీ చైర్మన్స్ చల్లా శ్రీపాల్ రెడ్డి, మాదటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, భూక్యా గోపాల్ నాయక్, మొగిలి వెంకట్ రెడ్డి,మండలం కాంగ్రెస్ అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ స్థానిక నెక్కొండ తహసీల్దార్ వేముల రాజ్ కుమార్ నెక్కొండ ఎంపీడీఓ యాసం లావణ్య



చెన్నారావు పేట ఎంపీడీఓ పంచాయతీ సెక్రటరీ దయ్యాలా సదానందం జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశ్వవులు, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు షైక్ షబ్బీర్, మహ్మద్ అన్వర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్ లు చైర్మన్లు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళా మణులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి పంచాయతీలో 'అసలు గుట్టు' ఏంటి

## సర్పంచ్ భర్త జోక్యంపై ఫిర్యాదులు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మేడిపల్లి గ్రామపంచాయతీలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు వచ్చిన ఆరోపణలు ఇప్పుడు అధికారుల విచారణకు దారితీశాయి. పంచాయతీ పరిపాలనలో సర్పంచ్ భర్త జోక్యం చేసుకుంటున్నారని, నిధుల వినియోగం, రికార్డుల నిర్వహణలో అక్రమాలు జరిగాయని కొందరు గ్రామస్తులు, నాయకులు చేసిన ఫిర్యాదులపై అధికారులు దృష్టి సారించారు. ఫిర్యాదులపై కదిలిన యంత్రాంగం..మేడిపల్లి పంచాయతీ వ్యవహారాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక అధికారిని విచారణకు నియమించారు. ఈ నెల 16న గ్రామానికి చేరుకున్న విచారణ అధికారి గ్రామస్తుల నుంచి వివరాలు సేకరించడంతో పాటు సంబంధిత రికార్డులు, ఫైళ్లను పరిశీలన కోసం స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.రికార్డుల్లో ఏం ఉంది,పంచాయతీ నిధుల వినియోగం, పరిపాలనా నిర్ణయాలు, సంబంధిత రికార్డులపై విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం. ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు, పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.ప్రాథమిక విచారణలో కొన్ని అంశాలు గుర్తించినట్లు అధికార వర్గాల్లో చర్చ జరుగుతున్నప్పటికీ, వాటిపై తుది నిర్ధారణ రావాల్సి



ఉంది. ఇప్పటికే జిల్లా అధికారులకు మధ్యంతర నివేదిక సమర్పించినట్లు సమాచారం. తుది నివేదికతోనే అసలు చిత్రం..పూర్తిస్థాయి విచారణ అనంతరం తుది నివేదికను సమర్పించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఆ నివేదికలో ఆరోపణలు ఎంతవరకు వాస్తవమో, ఎవరెవరి పాత్ర ఉందో స్పష్టమయ్యే అవకాశం ఉంది.తుది నివేదిక ఆధారంగానే తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉండటంతో మేడిపల్లి పంచాయతీ వ్యవహారం ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులపై తుది నిర్ధారణ అధికారిక విచారణ నివేదిక వెలువడిన తర్వాతే సాధ్యమవుతుంది.

# సంస్థాగత నిర్మాణం బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుంది

## స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్ పూర్,సెప్టెంబర్ 22 (జనంసాక్షి ) :సంస్థాగత నిర్మాణం బలంగా ఉంటేనే పార్టీ బలం గా ఉంటుందని,మన లక్ష్యం ఒక్కటే అని రాహుల్ గాంధీ ప్రధాని కావాలి, రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి రావాలని ఎన్నికలు ఏవైనా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండానే ఎగరాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ లో నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ మండల, గ్రామ, అనుబంధ కమిటీల



పరిచయ కార్యక్రమం మండల విస్తృత స్థాయి సమావేశానికి మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన మండలకమిటీ కార్యవర్గసభ్యులు,గ్రామ అధ్యక్షులకు కండువాలు కప్పి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అంతకు ముందు మండలంలోని వివిధ గ్రామాలకు సంబం ధించిన 24మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 14లక్షల 28వేల 500రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా నేను ప్రారంభించిన దేవాదుల ప్రాజెక్టుతో ఎం అవుతుం ది అని పిండ ప్రదానం చేసిన ఆ ప్రాజెక్టే నేడు వేలాది ఎకరాలకు సాగు నీరు అందిస్తూ పాడిపం టలు పండిస్తోందని ఒక రాజకీయ నాయకునికి ఇంతకన్నా సంతృప్తి ఇచ్చే విషయం ఇంకేం ఉంటుందని అన్నారు. ఏ రాజకీయ పార్టీకైనా గ్రామ స్థాయి నాయకులతో సంస్థాగత నిర్మాణం పటిష్టంగా ఉంటేనే ఆ పార్టీ బలంగా ఉంటుందని తెలిపారు. పార్టీకి నాయకత్వం బలంగా ఉంటే అధికారంలోకి వస్తాం పార్టీ అధికారంలో ఉంటే మనం బలంగా ఉంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక మంచి అవకాశం కల్పించిందని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్న, రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్న, రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి రావాలన్నా పార్టీ పటిష్టం చేసుకోలని పేర్కొన్నారు. కొత్త పాత అనే ఆలోచన లు రావద్దని అందరం సమిష్టిగా పని చేయడంతో పాటు మనతో కలిసివచ్చే వారిని కూడా పార్టీలోకి ఆహ్వానించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బెలిదె వెంకన్న,బేతి జయపాల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బుర్ర శంకర్, రజాక్, అనిల్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, జిల్లా స్థాయి, మండల స్థాయి నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# విద్యుత్ పొదుపుతో ఆర్థిక మదుపు

- **కొమరం భీమ్ ఆసిఫాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాడే**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22(జనంసాక్షి ):** విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం వల్ల కేవలం విద్యుత్ బిల్లు మాత్రమే తగ్గదని, కుటుంబ ఆర్థిక స్థితి, విద్యుత్ వ్యవస్థ స్థిరత్వం, సహజ వనరుల పరిరక్షణ, పర్యావరణం వంటి అనేక అంశాల్లో మేలైన ప్రయోజనం కలుగుతుందని కుమురం భీమ్ ఆసిఫాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాడే తెలిపారు. ప్రతి ఇంటిలో అవసరం లేని విద్యుత్ వినియోగాన్ని కొంత మేర తగ్గించినా, లక్షలాది కుటుంబాలు అదే విధానాన్ని పాటిస్తే మొత్తం విద్యుత్ డిమాండ్‌పై గణనీయమైన ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల విద్యుత్ పొదుపు అంటే కేవలం బిల్లు తగ్గించుకోవడం కాదు భవిష్యత్ విద్యుత్ అవసరాలకు సిద్ధం కావడం అని తెలిపారు. వినియోగదారుడికి నేరుగా ఆర్థిక ప్రయోజనం విద్యుత్‌ను పొదుపుగా వినియోగిస్తే వినియోగించే యూనిట్లు తగ్గడంతో విద్యుత్ బిల్లులో గణనీయమైన తగ్గుదల కనపడుతుందని చెప్పారు. ఉదాహరణకు ఒక కుటుంబం రోజుకు 2 యూనిట్ల విద్యుత్‌ను పొదుపు చేస్తే, నెలలో సుమారు 60 యూనిట్లు, సంవత్సరానికి సుమారు 730 యూనిట్లు ఆదా చేయవచ్చు అన్నారు. రోజువారీ పొదుపు చిన్నదిగా కనిపించినా, నెలలు, సంవత్సరాలుగా కలిపితే గణనీయమైన ఆర్థిక ప్రయోజనం లభిస్తుందన్నారు. వాస్తవంగా రూపాయి ఆదా వినియోగదారుడి టారిఫ్, స్లాబ్, వినియోగ విధానం, పరికరాల సామర్థ్యం తదితర అంశాలపై ఆధారపడి ఉంటుంది అన్నారు.



ఇళ్లలో విద్యుత్ వినియోగంలో ఏసీలు ముఖ్యమైన వాటిలో ఒకటి. ఏసీని అవసరానికి మించి తక్కువ ఉష్ణోగ్రత వద్ద నడపకుండా 24డిగ్రీలసి లేదా అంతకంటే ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద వినియోగించడం ద్వారా విద్యుత్ వినియోగాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని వివరించారు. ఏసీ ఫిల్టర్లను క్రమం తప్పకుండా శుభ్రం చేయడం, తలుపులు, కిటికీలు మూసి ఉంచడం, గది ఖాళీగా ఉన్నప్పుడు ఏసీని ఆపివేయడం వంటి చర్యలు కూడా విద్యుత్ పొదుపుకు సహాయపడతాయని చెప్పారు. అవసరం లేని లైట్లు వెంటనే ఆఫ్ చేయాలి. ఖాళీ గదుల్లో ఫ్యాన్లు నడపకూడదు. ఏసీని అవసరమైన సమయంలో మాత్రమే ఉపయోగించాలి. గీజర్లు, వాటర్ హీటర్లు , ఇస్త్రీ పెట్టెలు వంటి అధిక విద్యుత్ వినియోగ పరికరాలను అవసరమైన సమయానికే ఉపయోగించాలి. ఉపయోగంలో లేని పరికరాలను స్టాండ్‌బైలో ఉంచకుండా స్విచ్ ఆఫ్ చేయాలి అన్నారు. కొత్త పరికరాలు కొనుగోలు చేసేటప్పుడు బీ స్టార్ రేటింగ్‌ను పరిశీలించాలి అన్నారు. పగటిపూట సాధ్యమైనంత వరకు సహజ కాంతిని వినియోగించాలి అన్నారు. ఇళ్లలో సహజ గాలి ప్రసరణకు ప్రాధాన్యం ఇవ్వాలి అని అన్నారు.

విద్యుత్ వినియోగం తగ్గితే విద్యుత్ బిల్లులో తగ్గుదల ఆదాయం మొత్తాన్ని కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవచ్చు అని అన్నారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను నియంత్రించడంలో సహకారం ప్రతి కుటుంబం కొంత విద్యుత్ పొదుపు చేస్తే మొత్తం డిమాండ్ తగ్గుతుంది అన్నారు. దీంతో విద్యుత్ వ్యవస్థపై పీక్ సమయంలో ఉండే ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది అని అన్నారు. విద్యుత్ వ్యవస్థపై అనవసర భారం తగ్గుతుంది అని అన్నారు. అధిక డిమాండ్ సమయంలో అనవసర వినియోగాన్ని తగ్గించడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ వ్యవస్థలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి అవకాశం ఉంటుంది అని అన్నారు.

## గ్రామాల్లో దోమల బెడద

కుట్టడం వలన ఆసుపత్రుల పాలవుతూ డెంగ్యూ మలేరియా ఫైలేరియా లాంటి రోగాల బారిన పడి. ఆర్థికంగా సామాజికంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు ప్రభుత్వ అధికారులపై నాయకులపై మండిపడుచున్నారు మురికిగుంటల్లో నీటిని నీవారించే మార్గాలను వెతకాలని ఈ సందర్భంగా ప్రజలు పత్రిక ద్వారా తెలిపారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**ఏఈఓ పృథ్వీరాజ్**

**మల్హర్,సెప్టెంబర్ 22(జనంసాక్షి) :** మండలం పరిధిలోని అన్ని గ్రామాల రైతులు ఇప్పటివరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోలేకపోయినా రైతుల కోసం అన్ని గ్రామాలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ ఏఈఓ పృథ్వీరాజ్ తెలిపారు. గ్రామ స్థాయిలోనే నమోదు ప్రక్రియ పూర్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు నేటి నుంచి ఈ నెల 30 వరకు ప్రత్యేక క్యాంపులు కొనసాగుతాయని తెలిపారు.

## పాత కక్షలతో గొడవపడి గాయపరిచిన వ్యక్తి అరెస్ట్

**టేకుమట్ల సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :** కుటుంబ కలహాలతో ఒకే కుటుంబ సభ్యులు పాత కక్షలతో చిన్నాభిన్నమైన ఘటన పెద్దంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది ఎస్సై అమూల్య తెలిపిన వివరాల ప్రకారం టేకుమట్ల మండలం పెద్దంపల్లి గ్రామానికి చెందిన జక్కుల రవి అనే వ్యక్తి దుర్భాషలాడిన పెద్దనాన్న జక్కుల రాజయ్యను పాత కక్షల నేపథ్యంలో ఆవేశపడి గొడవకు పాల్పడి కాలి ఎముక విరగడానికి కారణమైన రవిని పోలీసులు అరెస్ట్ చేశారు రాజయ్య కుమారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోర్టుకు హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై అమూల్య తెలిపారు చిన్న చిన్న విషయాలకు ఆవేశ తో గొడవలు పడి జీవితాలను అంధకారంలోకి నెట్టుకోవద్దని సూచించారు.

## 27న ఎవరి కులం ఎంతో వారికంత వాటా బహిరంగ పంచాయతీ సభ

**ధర్మసాగర్ సెప్టెంబర్ 22 (జనం సాక్షి) :** ధర్మసాగర్ మండల అధికార ప్రతినిధి ప్రమోద్ పాల్ అందరికీ జై భీమ్ జై భారత రాజ్యాంగం 22-09-2026 రోజున ధర్మసాగర్ మండల కేంద్రంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ అనుముల శ్రీనివాస్ ని మండల తహసిల్దార్ బావు సింగ్ ని మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ని మండల హెల్త్ సెంటర్ ఆఫీసర్ ని హనుమకొండ జిల్లాలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 27న హనుమకొండ హంటర్ రోడ్ లోనీ డి కన్వెన్షన్ హాల్లో జరగబోయే ఎవరి కులం ఎంతో వారికంత వాటా బహిరంగ పంచాయతీ సభకు మండలంలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యావంతులు మేధావులు అగ్రకుల ప్రజాస్వామ్యవాదులు ప్రతి ఒక్కరు స్వచ్ఛంగా తరలివచ్చి ఎవరి కులం ఎంతో వారి వాటా బహిరంగ పంచాయతీ సభను విజయవంతం చేయాలని



ఆహ్వానించడం జరిగినది సభను విజయవంతం చేయాలని అలాగే ధర్మసాగర్ మండలంలోని అధికారులను కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల అధ్యక్షులు గంగారపు ఎల్లస్వామి మహారాజ్ మాదాసి కుమారస్వామి మండల బాధ్యులు ఎడ్ల రాజు పాశం విజయ్ కుమార్ పాల్గొన్నారు

## నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు

- **శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరుపుకోవాలి**
- **మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి**



**మంగపేట, సెప్టెంబర్ 22(జనంసాక్షి) :** మండలంలో వినాయక నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని స్థానిక ఎస్సై టీవీఆర్ సూరి మండలంలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి కమిటీ సభ్యులకు పలు కీలక పలు హెచ్చరికలు జారీ చేశారు. బుధవారం గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో మండలంలోని గోదావరి నదిలో వినాయక నిమజ్జనానికి ఎటువంటి అనుమతి లేదని ఎస్సై స్పష్టం చేశారు. భక్తులు భద్రతా చర్యల్లో భాగంగా ఏటూరునాగారం మండలంలోని ముళ్ళకట్ట వంతెన వద్ద మాత్రమే నిమజ్జనం చేసుకోవాలని సూచించారు. అలాగే విగ్రహాలను తరలించే వాహనాలపై పరిమితికి మించి మనుషులు ఎక్కకూడదని, మద్యం మత్తులో ఉన్నవారిని వాహనాలపై అనుమతించవద్దని తెలిపారు. ఊరేగింపు సమయంలో విద్యుత్ తీగలను గమనిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని హెచ్చరించారు. శోభాయాత్ర సమయంలో ఎవరూ రెచ్చగొట్టే నినాదాలు చేయడం, మత స్థలాల వద్ద ఊరేగింపులను నిలపడం వంటి చర్యలకు పాల్పడకూడదన్నారు. ఇతర భక్తులకు, సామాన్య ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. నిమజ్జనానికి వెళ్లేటప్పుడు రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయకుండా, ఇతర వాహనాలకు రాకపోకలకు ఆటంకం కలగకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విగ్రహాల వద్ద మద్యం సేవించి నృత్యం చేసినా, అనుమతి లేని డీజే సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేసినా, భక్తుల పట్ల అమర్యాదగా ప్రవర్తించినా లేదా ఏ ఇతర చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడినా చట్టపరమైన క్రిమినల్ చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ఎటువంటి చిన్న తప్పు జరిగినా ఉత్సవ కమిటీ సభ్యులనే బాధ్యులను చేయాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ శాంతియుతంగా వినాయక నిమజ్జనాన్ని విజయవంతం చేసి, విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందాలని ఎస్సై టివిఆర్ సూరి కోరారు.

## ఎమ్మెల్యే కడియం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో సర్పంచుల చేరిక

గ్రామ సర్పంచ్ ఇల్లందుల రవి, వార్డు మెంబర్ల తో పాటు మరో 50మంది నాయకులు, కార్యకర్త లు, గోవర్ధనగిరి గ్రామ సర్పంచ్ తోటకూర సదానం దం, వార్డు మెంబర్లు ఉల్లి ఉపేంద్ర కుమారస్వా మి, గొడుగు లావణ్య రాజు, వల్లెపు రాజు రజిత, నాయకులు మునిగాల మల్లేశం, వల్లెపు కుమార్, యూత్ నాయకులు జినుకుల సతీష్ తో పాటు మరో 30మంది నాయకులు, కార్యకర్తలు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షతులై కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరుగుతు న్నాయని అన్నారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక నిధులతో నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లాగ్రంథాలయసంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** విద్యార్థులు ఇష్టంతో, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మాజీ సర్పంచ్, సామాజికవేత్త చీకటి ప్రకాశ్ అన్నారు. నల్లబెల్లి మండలం రంగాపురంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో 9వ తరగతిలో ప్రథమ, ద్వితీయ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చీకటి ప్రకాశ్ మాట్లాడుతూ.. "విద్య వేర్లు ఎంత చేదుగా ఉంటాయో.. దాని ఫలాలు అంత మధురంగా ఉంటాయి" అని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు, గురువులకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. విలువలతో కూడిన జీవితాన్ని ప్రారంభించి సమాజంలో తమకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పున్నమి యాకోబు రెడ్డి, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, శ్రీనివాస్, మహేందర్ పాల్గొన్నారు.

## ఒప్పంద ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**ములుగు,సెప్టెంబర్22(జనంసాక్షి):** ములుగు జిల్లా కలెక్టర్ టోర్కడే హేమంత్ సహదేవ్ రావ్ ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్.హెచ్.ఎం) పరిధిలో వివిధ ఆరోగ్య కార్యక్రమాలు మరియు ఆరోగ్య కేంద్రాలలో ఖాళీగా ఉన్న కాంట్రాక్ట్ పోస్టులను భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ములుగు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నియామకాలలో పల్లె దవఖాన,అసంక్రమిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమం (ఎన్సిడి), పాలియేటివ్ కేర్, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ (ఎన్ఆర్హెచ్ఎం), బ్లడ్ బ్యాంక్,మొబైల్ హెల్త్ టీమ్స్ మరియు తెలంగాణ డయాగ్నోస్టిక్స్ హబ్ తదితర విభాగాలకు సంబంధించిన పోస్టులు ఉన్నాయి. మెడికల్ ఆఫీసర్ లేదా ఫిసియన్ (ఎండి) 01,మెడికల్ ఆఫీసర్ (ఎంసిహెచ్) 01, ఎంఎల్హెచ్పీ/ పల్లె దవాఖాన వైద్యాధికారి 17,స్టాఫ్ నర్స్ 03,న్యూట్రిషియన్ కౌన్సిలర్ 01,ల్యాబ్ టెక్నీషియన్ 04,అకౌంటెంట్ 01 మొత్తం 28 పోస్టులు అందుబాటులో ఉన్నాయి.అర్హతలు మరియు పూర్తి సమాచారం కోసం https://mulugu.telangana.gov.in వెబ్ సైట్ ను చూడగలరు.పూర్తి చేసిన అప్లికేషన్లను ఈనెల 24 సెప్టెంబర్ 2026 నుండి 29 సెప్టెంబర్ 2026 ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ములుగు కార్యాలయంలో సమర్పించగలరనీ ములుగు వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోరారు.

# పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

● జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్...

దుగ్గొండి, సెప్టెంబర్ 22 (జనం సాక్షి): అన్నదాతలు ఈ సీజన్లో పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించడానికి వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ అన్నారు. మంగళవారం దుగ్గొండి మండలంలో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పత్తి సాగుకు అనుకూలంగా లేవని, అయినప్పటికీ రైతులు అవసరానికి మించి పురుగుమందులను పిచికారి చేయడం వల్ల సాగు ఖర్చులు పెరిగి, చివరికి నష్టాలు వాటిల్లుతున్నాయని తెలిపారు. జిల్లా అధికారి క్షేత్ర స్థాయిలో పరిశీలనలు నిర్వహించి, రైతులకు క్రింది అంశాలపై అవగాహన కల్పించారు. సాగు ఖర్చుల నియంత్రణ: అనవసరమైన రసాయన మందుల వినియోగాన్ని తగ్గించి, సమగ్ర అభివృద్ధి పద్ధతులను పాటించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు: జాతీయ ఆహార భద్రతా మిషన్, మిషన్ కాటన్ ప్రొడక్షన్ కింద లబ్ధి పొందుతున్న రైతుల క్షేత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారితో పాటు జాతీయ ఆహార భద్రతా మిషన్ కోఆర్డినేటర్, సారంగం , దుగ్గొండి మండల వ్యవసాయ అధికారి, గాజుల శ్యామ్,మండల వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.



## అక్టోబర్ 1లోగా రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



వెంకటాపూర్(రామప్ప), సెప్టెంబర్ 22 (జనంసాక్షి): మండల కేంద్రం లోని నల్లగుంట గ్రామ రైతు వేదికలో రైతులకు గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి మహి పవన్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ యొక్క ఉపయోగాలు వాటి యొక్క సేవల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవసాయ పథకాలు,విత్తనాలు, ఎరువులు,ఇతర వ్యవసాయ సేవలను నిరంతరాయంగా పొందేందుకు రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని గ్రామం లోని రైతులంతా అక్టోబర్ 1లోగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో తమ వివరాలను నమోదు చేసుకుని ఐడీ పొందాలని కోరారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడీ ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వివిధ వ్యవసాయ పథకాలు,యూరియా బుకింగ్,ఇతర సేవలను పొందేందుకు సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ స్థితిని ఆన్లైన్లో పరిశీలించి ఐడీని ధ్రువీకరించుకోవచ్చన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తి కాని రైతులు సమీప కామన్ సర్వీస్ సెంటర్, మీ సేవ కేంద్రం లేదా నల్లగుంట రైతు వేదికలో సంప్రదించాలని సూచించారు. పెండింగ్ రిజిస్ట్రేషన్లను గడువులోగా రైతులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ సేవలు పొందేందుకు వెంటనే రిజిస్ట్రేషన్ స్థితిని పరిశీలించుకుని అక్టోబర్ 1లోగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడీ పొందాలని వ్యవసాయ విస్తరణ అధికారి మహి పవన్ తెలిపారు.

## డప్పు కళాకారులకు అండగా సర్పంచ్ పుట్ట రేణుక కుమారస్వామి

● కళాకారులకు డప్పుల బహుకరణ



ధర్మసాగర్ సెప్టెంబర్ 22 (జనం సాక్షి) మండల అధికార ప్రతినిధి ప్రమోద్ పాల్ పొలుమారి ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలోని డప్పు కళాకారులను ప్రోత్సహించేందుకు నారాయణగిరి గ్రామ సర్పంచ్ పుట్ట రేణుక కుమారస్వామి ముందడుగు వేశారు గ్రామానికి చెందిన డప్పు కళాకారులకు 12 మందికి డప్పులను బహుకరించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహించడం వారి కళకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు డప్పు కళను కాపాడేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు డప్పులు అందుకున్న కళాకారులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కేశిరెడ్డి రంజిత్ రెడ్డి వార్డు సభ్యుడు రజినీకాంత్ నాయకులు వక్కల కరుణాకర్ వీరయ్య వెంకట నారాయణ వెంకటేష్ పాల్గొన్నారు.

## చేయూత పింఛన్ల వెరిఫికేషన్ పారదర్శకంగా జరగాలి

● ఎంపీడీవో శంకర్ నాయక్



పర్వతగిరి, సెప్టెంబర్ 22: (జనం సాక్షి) : పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో చేయూత సామాజిక భద్రత పింఛన్ల క్షేత్రస్థాయి వెరిఫికేషన్ ప్రక్రియను పర్వతగిరి ఎంపీడీవో ఎం. శంకర్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు పారదర్శకంగా జరగాలని, సిబ్బంది స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి విధిగా వెరిఫికేషన్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఒంటరి మహిళలు, వితంతువులు,గీత కార్మికులు, చేనేత కార్మికులు మరియు దివ్యాంగుల దరఖాస్తులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. పింఛన్ల వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఎంపీడీవో తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో కల్లెడ గ్రామ చేయూత పింఛన్ల వెరిఫికేషన్ ఆఫీసర్ సూపరింటెండెంట్ విష్ణు మూర్తి, పంచాయతీ కార్యదర్శి బుస్స శ్రీనివాస్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## టీఎల్ఎంను ఉపయోగించి విద్యాబోధన చేయాలి

ఎంఈఓ కాలేరు యాదగిరి



కేసముద్రం సెప్టెంబర్ 22 (జనం సాక్షి) : ఉపాధ్యాయులు టీఎల్ఎం ను ఉపయో గించి విద్యార్థుల కు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించాలని మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. మంగళవారం తాళ్ళపూసపల్లి జడ్పీ హైస్కూల్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అధ్యక్షతన నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి ఎంఈఓ కాలేరు యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులు వృత్తి ధర్మాన్ని కాపాడాలని, అంకితభావంతో పనిచేసి విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. జిల్లా కలెక్టర్,ఎల్లా బృందం రూపొందించిన లెర్న్ ఇంగ్లీష్ త్రూ ఆక్టివ్ పార్టీసిపేషన్ పుస్తకాన్ని రోజువారిగా పాఠశాల ల్లో వినియోగించి విద్యార్థులలో ఆంగ్ల భాషను అభివృద్ధి చేయాలని కోరారు. అన్ని తరగతుల విద్యార్థులు ఆయా సబ్జెక్టులలో సామర్థ్యాల సాధన పై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని ఎంఈఓ కాలేరు యాదగిరి అన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు కోట కనకయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు బరువుగా కాకుండా బాధ్యతగా వ్యవహరించి విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆయన అన్నారు. స్కూల్ కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ గోపాల శ్రీధర్ మాట్లాడుతూ.. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ సమావేశానికి అకడమిక్ ప్యానల్ ఇన్స్పెక్షన్ టీం సభ్యులు సారంగం హాజరై ఉపాధ్యాయు లకు లీప్ మాడ్యూల్ ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఆకర్షణీయమైన టీఎల్ఎం ను తయారు చేయగా ఎంఈఓ కాలేరు యాదగిరి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సమావేశంలో ఆర్పీలు ఈ. భాస్కర్, వై. అశోక్, సీఆర్పీ నేరెళ్ల పద్మ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు సిర్గాపూర్‌లో ఉచిత ఆయుర్వేద హోమియోపతి వైద్య శిబిరం

దిలావర్ పూర్, సెప్టెంబర్ 22 (జనం సాక్షి) : 11వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా సిర్గాపూర్‌లో ఉచిత వృద్ధాప్య ఆరోగ్య శిబిరం బుధవారం నిర్వహిస్తామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, దిలావర్‌పూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో వృద్ధాప్య ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా ఆయుష్ శాఖ తెలిపింది. వృద్ధులతో పాటు వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వైద్యులచే అవసరమైన ఆరోగ్య సలహాలు మరియు వైద్య సూచనలు అందించనున్నారు. అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు ఆయుర్వేద మరియు హోమియోపతి మందులను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ముఖ్యంగా వృద్ధులు తమ ఆరోగ్య సమస్యలను వైద్యులకు తెలియజేసి తగిన వైద్య సలహాలు పొందాలని అధికారులు సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కల్పించడం ఈ శిబిరం ప్రధాన ఉద్దేశ్యమని డా. ఏ. నారాయణ రావు, జిల్లా ఇన్‌చార్జ్ ఆయుష్ శాఖ, నిర్మల్ జిల్లా ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా నారదాసు కుమార్



స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 22 (జనం సాక్షి) : స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన నారదాసు కుమార్ ను నియమించ డం జరిగిందని మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం నూతనంగా ఎన్నికైన నారదాసు కుమార్ కు కండువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నారదాసు కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా పని చేస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## గాయపడ్డ ఆంబోతుకు శస్త్రచికిత్స



దోర్నకల్: సెప్టెంబర్ 22 (జనం సాక్షి) : దోర్నకల్ మండలం వెన్నారం గ్రామంలో గాయపడ్డ ఆంబోతు (ఎద్దు ) పశువైద్యులు డాక్టర్ నాగేశ్వరరావు శాస్త్రి చికిత్స చేశారు. ఇటీవల వెన్నారం గ్రామంలో రెండు ఆంబోతులు పొట్లాడుకోవడంతో ఆంబోతు కొమ్ము విరిగి ఇన్ఫెక్షన్ కావడం జరిగింది. దీంతో గ్రామస్తులు పశు వైద్యులు కు తెలియజేయడంతో మంగళవారం గాయపడిన ఆంబోతు ప్రాణాలను కాపాడటానికి శస్త్రచికిత్స (ఆపరేషన్) చేసి, ఇన్ఫెక్షన్ కాకుండా దాని కొమ్మును విజయవంతంగా తొలగించడం జరిగింది. అ ఆంబోతు త్వరగా కోలుకోవడానికి యాంటీబయాటిక్స్ మరియు నొప్పి నివారణ కు మందులను ఇవ్వడం జరిగిందని పశు వైద్యులు డాక్టర్ నాగేశ్వర రావు తెలిపారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ సరిత. జానీ. మాజీ సర్పంచ్ బోస్ వెంకన్న. మాజీ ఉపసర్పంచ్ నాగేశ్వరరావు. అంజయ్య. మల్లయ్య. బిక్షం. యాకూబ్. ఉపేందర్. తదితరులు పాల్గొన్నారు

## జీపీ సిబ్బంది పనితీరుపై ప్రశ్నిస్తే తిరుగుబాటు

పర్వతగిరి 22 సెప్టెంబర్ (జనం సాక్షి) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండల్ అన్నారం షరీఫ్ గ్రామ పంచాయతీ సిబ్బంది పని తీరుపై ప్రశ్నించిన వారిపై తిరగ బడి నువ్వు ఎవడివి నన్ను అడగ దానికి నా ఇష్టం వచ్చినప్పుడు వచ్చి కాలువలు శుభ్రం చేస్తా అని గ్రామపంచాయతీ ముందే అడిగిన నిత్యం నిఘా ప్రతినిధిపై తిరగబడి గొడవ చేయడం జరిగినది సిబ్బంది పనితీరుపై వార్డు సభ్యులు అడిగిన వారిపై తిరగబడి నా ఇష్టం వచ్చినప్పుడు పని చేస్తా నాకున్నది నా వార్డులో నాలుగు కాలువలు ఉన్నాయి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వార్డులోని ప్రజలు కోరుతున్నారు.